ముఖ వర్ణమునకును, అందమునకును
'ఫెస్టివల్'
టాల్కం పౌడర్ & స్నో
తయారుచేయువారు:
మురళి ట్రేడర్స్
మద్రాసు - 21.

Reg. No. M 1118

సంపుటం 46 సంచిక 320

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

శనివారం 20-2-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయా పైసలు

స్త్రీలసౌందర్యానికి ఉపయుక్తమైన
కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మి జనరల్ స్టోర్స్
గవర్నరుపేట విజయవాడ.

భిలాయ్‌లో కార్మికుల ఉద్రిక్త చర్య: యంత్రాలు విధ్వంసానికి యత్నం

మూకను చెదరగొట్టేందుకు ఉద్యోగి రివాల్వర్ కాల్పులు

144-వ సెక్షన్ అమలు: రాళ్లు రువ్వగా పోలీసులకు గాయాలు

భోపాల్, ఫిబ్రవరి 19: భిలాయ్ ఉక్కు కర్మాగారంవద్ద గల శక్త్యుత్పాదక యంత్రశాలను, పవర్ హౌసును ముట్టడించి, కర్మాగారం తాలూకు ప్రధాన యంత్రాలను ధ్వంసంచేయటానికి తలపడ కార్మిక సమూహాన్ని చెదరగొటడంకోసం, పైకి గాలిలోకి ఒక పోలీస్ ఉద్యోగి అయిదుసారు రివాల్వర్ పేల్చారు. పోలీసులు, గుంపుపై బాష్పవాయువును ప్రయోగించి బెత్తపు దెబ్బలు కొట్టారు.

కార్మికులు సమ్మెచేస్తున్న సంగతి విదితమే.

ఈ ఘర్షణలో పోలీసులు గానీ, ప్రజలుగానీ అంతపెద్దగా గాయపడలేదనీ, ఉక్కు కర్మాగారంలోని ముఖ్యమైన యంత్రాలకు పేటికీ దెబ్బతగలకుండా గట్టి బందోబస్తు చేయబడ్డదనీ గత రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అధికారులు జారీచేసిన ప్రకటనను బట్టి తెలియవచ్చింది.

వాతావరణం ఇంకా కొంత ఉద్రిక్తంగానే ఉన్నప్పటికీ, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చినట్లు ఈ ప్రకటనలో ఉంది.

గుంపు రాళ్లు విసరటం మూలంగా ఆగ్రహుడు పోలీసులు, ఒక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, ఒక మేజస్ట్రేటు గాయపడ్డట్లు ఇప్పటికే అందిన తొలి వార్తలను బట్టి తెలిసింది. పోలీసుల బెత్తపు దెబ్బలలో ఎంత మందికి గాయాలు తగిలింది ఇంకా తెలియలేదు.

ఆ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు తగినంత పోలీసు బలగాన్ని రప్పించారు. మరికొంత పోలీసు బలం హుటాహుటిగా భయలు దేరి వస్తున్నది.

భిలాయ్ ఉక్కు కర్మాగార ప్రాంతంలో 144వ సెక్షన్ కింద పభలు, సమావేశాలు నిషేధించి జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులు జారీచేశారు.

నిన్న సాయంత్రం వరకు 150మంది అరెస్టు అయినారు.

ఈ ప్రకటనలో ఇంకా ఈ విధంగా ఉంది. ఫిబ్రవరి 18వ తేదీన భిలాయ్ ఉక్కు మిల్లు కార్మిక సంఘం, 18 కోర్కెలతో ఒక పత్రాన్ని ప్రాజెక్టు జనరల్ మేనేజరుకు పంపించింది. తరువాత కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ దేశాంజీ దూబే ఈ కోర్కెలను అమోదింపచేసే ఉద్దేశ్యంతో ఫిబ్రవరి 10న నిరాహారదీక్ష ప్రారంభించారు. ఫిబ్రవరి 17న దాదాపు 800మంది కార్మికులు నోటీసు జారీ చయకుండానే సమ్మె ప్రారంభించారు.

కార్మికుల ఆగడం

అరోజు ఉదయం సుమారు 9 గంటల సమయంలో సమ్మెదారులు ప్రసన్న అనే ఒక జోనల్ ఇంజనీరు గదిలోకి బలవంతంగా జొరబడి, పైఉద్యోగాలకు వేయవలసిన్న (ప్రమోషన్) వారిని వెంటనే వేయాలని పట్టుపట్టారు. ఉన్నపాళంగా అట్లా ఉత్తరువులు జారీ చేయలేనని శ్రీ ప్రసన్న చెప్పారు. దీనిపై కార్మికులు ఆయనను చుట్టముట్టి బెదిరించారు. ఆయన తన గదిలోనుంచి బయటకు రాగా కార్మికులు గూడా ఆయనవెంటనడ్డారు. ఇంతలో డైరెక్టరు ఆయనను ఇంటికి తీసుకొనివెళ్లటానికి జీపు తెచ్చారు. ఆ సమయంలో కార్మికులు శ్రీ ప్రసన్నపై పడి, స్పృహలేకుండా పడిపోయేదాకా ఇష్టం వచ్చినట్లు కొట్టారు. ఆ తరువాత వారుభీకరంగా కేకలేశారు. భిలాయ్ ప్రాజెక్టుకు చెందిన ఆ జీపును తగులబెట్టివేశారు. అంతటితో ఊరుకోక ఆ ప్రక్కన్న ఉన్న ఇంకో జీపును గూడా తగులబెట్టారు.

సమ్మెట ఈ సమ్మెదారులు ప్రాజెక్టు ప్రాంతంలోని వివిధ యంత్రశాలలకు వెళ్లి, సమ్మెలో చేరవలసినదిగా ఇతర కార్మికులను ప్రోత్సహించారు. ఈ సమాచారం తెలియటంతో పై జిల్లా మేజస్ట్రేటు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, ఇంకా ఇతర ఉద్యోగులు ఆ ప్రాంతానికి వెళ్ళి దౌర్జన్యానికి దిగ

(4 వ పేజీ చూడుము)

ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్ష

ప్రమాదంలేదని ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: సహారా ఎడారిలో ఈ 13వ తేదీన ఫ్రాన్స్ జరిపిన అణ్వస్త్ర పాటవ పరీక్షవల్ల, మన దేశంలో రేడియో ధార్మిక శక్తి పెరిగే అవకాశాన్నిగూర్చి ఏమాత్రం ఆందోళన చెందవలసిన పనిలేదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ పరీక్షమూలంగా భారతదేశంపై కలిగే ప్రభావానికి సంబంధించిన సమాచారం పంపవలసిందిగా ప్రధాన మంత్రి అణుశక్తిసంఘం అధ్యక్షుడు డా॥ హోమీ. జె. భాభాను కోరారు. ఇందుకు సమాధానంగా ఆయన అందజేసిన సమాచారాన్ని శ్రీ నెహ్రూ సభ వారికి చదివి వినిపించారు.

డా॥ భాభా అందజేసిన సమాచారాన్ని రాజ్యసభకు ప్రధాన మంత్రి తూర్పున విదేశీ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలియజేశారు.

మిత్రదేశాలకు రష్యాసహాయం

జకార్తా స్వాగత సభలో క్రుశ్చేవ్ హామీ

జకార్తా, ఫిబ్రవరి 18: ఇండోనేషియాకూ, స్నేహితులని ఎంచే ఇతర దేశాలకూ తమ దేశం ఆర్థిక సాంకేతిక సహాయం చేస్తూనే వుంటుందని సోవియట్ యూనియన్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ నేడిక్కడ అన్నారు.

ఈ దేశాలలో 12 రోజులపాటు పర్యటించటానికి శ్రీ క్రుశ్చేవ్ ఈరోజే ఇక్కడికి వచ్చారు. వీరితో రష్యా విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో కూడా వచ్చారు. విమానాశ్రయంవద్ద 21 తుపాకులు పేల్చి, ఘనమైన స్వాగతమిచ్చారు ఇండోనేషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో శ్రీ క్రుశ్చేవ్‌కు స్వాగతం చెప్పారు. 20,000 మంది జనం శ్రీ క్రుశ్చేవ్ విమానం దిగగటంతో చేసంతో మంతో కేకలూ, ఈలలూ వేసి కోలాహలం చేశారు. ఎర్రని లాల్చీ వేసుకొన్న దక్షిణ పిలిపీన్స్ యువకుడు ఒకతను తారసిల్లగా శ్రీ క్రుశ్చేవ్ అతనిని ఆలింగనం చేసుకొని, తిరస్కారతో అతనితో సరదాగా కుస్తీపట్టు పట్టారు.

అవతరణం తీసుకుచిన్న ఈ సుస్వాగతానికి కృతజ్ఞత కెరుబోతూ వలస విధానము. ప్రపంచ శాంతి విషయంలో ఇండోనేషియా, సోవియట్ యూనియన్ ఒకే అభిప్రాయాలు కలిగివున్నదని శ్రీ క్రుశ్చేవ్ అన్నారు. సోవియట్ ప్రజలకు ఇండోనేషియన్లు అంటే గౌరవమైన పాతుభూతి వున్నదన్నారు.

అధ్యక్షుడు సుకర్నో స్వాగతం చెబుతూ, ఇండోనేషియా స్వాతంత్ర్యాన్ని కొనియాడుతున్నదనీ, తన సమాజ శ్రేయస్సుకోసం, ప్రపంచ శాంతికోసం కష్టపడి పనిచేస్తున్నదని ఈ పర్యటనలో శ్రీ క్రుశ్చేవ్ గ్రహించగలరని తెలుసుకున్నానన్నారు.

సమ్మట శ్రీ క్రుశ్చేవ్ ప్రభృతులు తనకు విడిగా ఏర్పరచిన స్వతంత్ర ప్రాసాదానికి కోర్టులో వెళ్లారు. అక్కడ వీరు డాక్టర్ సుకర్నోకు అతిథులుగా వుంటారు.

ఆ ప్రాసాదంలో వీరు రాత్రి అన్నపానీయాలు సుకర్నో, శ్రీ క్రుశ్చేవ్‌కు ఎదురుగా కూర్చుని, తమ మంత్రి ప్రముఖులతో అవ్యాపించి యున్నారు.

ప్రధానంగా ప్రధానమంత్రి డాక్టర్ సూకర్నో ప్రపంచశాంతి కోసం అహరహంకృషి చేస్తున్న, పాత్రా జ్యవాదాన్ని, వలస విధానాన్నీ ఎల్లప్పుడూ వ్యతిరేకిస్తున్న ప్రపంచ నాయకుడని శ్రీ క్రుశ్చేవ్‌ను ప్రశంసించారు.

శ్రీ క్రుశ్చేవ్ ప్రధానమిస్తూ ఇట్లా అన్నారు: "లేమిని పారద్రోలటానికి జరిగే పోరాటంలో రష్యా ఎల్లప్పుడూ ఇండోనేషియాకు అండదండగా వుంటుంది. ఇండోనేషియాకూ, స్నేహంగా వుంటున్నదని ఎంచే ఇతర దేశాలకూ ఆర్థిక సాంకేతిక సహాయాన్ని చేస్తూనే వుంటుంది. అంతర్జాతీయ రంగంలో మన ఉభయదేశాల మధ్య సహకారాన్ని ఇంకా పెంపొందించుకొనే విషయమై మీ విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియోతో సంభాషించేందుకు మా విదేశాంగ మంత్రిని శ్రీ ఆండ్రీ గ్రోమికోను కూడా వెంటతీసుకు వచ్చాను. మీరంతా ఒక్కమాటమీద నిలబడి శిథిలమైన పాత వ్యవస్థల అవశేషాలను తొలగించుకో కలిగితే మీరు పడిన బాధలన్నీ తొలగిపోతాయి. ఈ అవశేషాలు ఏమున్నా మిగిలితే అవి చాలా అపాయం కలిగిస్తాయి. ఇప్పటికున్న వాటికంటే కూడా అవశేషాలు ఎక్కువ అపాయకరమైనవి.

వలస విధానాన్ని సమర్థించే వారిని చాలామంది నేను చూశాను. సామ్రాజ్యవాదం చెడ్డదని నేను అర్థం చేసుకోలేదని వారు అన్నారు. వలసలను నెలకొల్పిన వారు ఆయా దేశాలలో వారికితినా మానవతా సిద్ధాంతాలను వ్యాపింపచేశారట. మంచిరోడ్లను వేయించటాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పారు. దానికి సమాధానమిచ్చిన ప్రత్యుత్తర మీమిటంటే, 'బాబూ మీరుగోడు వేయించండి, ఆగూడేలల ప్రజల మేలుకొరకు వారిని రోడ్డుపడిచేసి, వారి డబ్బును మీ సభలకు పట్టుకు పోకుటకా!' అని. రాజకీయాలలో వున్నవారు ఆయా దేశాలను గురించి వినటం, చదవటమే కాకుండా స్వయంగా చూడటం చాలా ముఖ్యం, అందుకే నేను మీదేశం వచ్చాను. వలస విధానం యొక్క సామ్రాజ్యవాదం యొక్క శృంగాలు లేనంచి మరణ వలసలు విమోచనం పొందినంతనే సమస్త ఉపద్రవాలు తమ ప్రభావాన్ని కోల్పోతాయి. స్నేహితులారా! డాక్టర్ సుకర్నో ప్రసంగించి ముగించారు.

బడుగు తనాన్ని పారద్రోలుకోవాలి

ఆఫ్రికన్లకు టునీషియా అధ్యక్షుని కర్తవ్యబోధ

ట్యూనిస్, ఫిబ్రవరి 18: ఆఫ్రికా గడ్డపై ఫ్రాన్సు నిర్భయంగా అటంబాంబును ప్రేల్చగలిగిన పరిస్థితి తొలగించుకోవటానికి ఇప్పుడు ఆఫ్రికా రాజ్యాలన్నీ నడుం కట్టుకోవాలని ట్యునీషియా అధ్యక్షుడు హబీబ్ బోర్గ్యూబా నేడు హెచ్చరించారు.

అధ్యక్షుడు బోర్గ్యూబా వారం వారం తమ ప్రజలను వుద్దేశించి వుపన్యాసాలు చేస్తూ వుంటారు. ఆ విధంగా నేడు చేసిన ఉపన్యాసంలో ఆయన ఇటా అన్నారు. ఫ్రాన్సు ఆఫ్రికా గడ్డపై అటంబాంబును ప్రేల్చటం ఆఫ్రికా ప్రజాసంఘాలపైనా 'దుర్మార్గమైన' క్రిందికే వస్తుంది. ఇకనూటటునీషియా ఫ్రాన్సుతో పూర్తిగా సహకరించటం పొసగదు. ఈ అటంబాంబు ఫ్రాన్సు బలగాలతికు విదర్శనం. దీనిని గురించి మనం పూర్తికి అ. క్షేపించటం తప్పుపయోగం. ఏనుక ఉపయోగంలేని కేలుమాని ఫ్రాన్సు ఈ పని ఎట్లా చేయగలిగిందన్నది తెలుసుకోవటం మన విధి. ఈ పరిశీలనల్లో మళ్ళీ అటువంటిది జరగకుండా ఏమి చేయగలగాలి.

ఈ బాంబు ప్రేలుడువల్ల ఆఫ్రికా ప్రజలకు తమ యొక్క దుర్బలత్వం తెలిసివచ్చింది. మనమే బలవంతులమైతే ఫ్రాన్సు ఈ పని ఇక్కడ చేయగలిగేదా కాదు. ఏనుక మన లోటుపాట్లను మనం పూడ్చుకోవాలి. ఒడుపు తిన్నాన్ని పారద్రోలుకోవటమే మన ప్రధాన కర్తవ్యం. ఇందుకు మనం అందరం పడుకంటట్టాలి మనం వెగ్గానూ మూతత్పిపంచటమూ మనని గౌరవిస్తుంది.

అంతర్విశ్వవిద్యాలయ రేడియో ఇంగ్లీషు చర్చలో గెలుపొందిన ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టుకు శ్రీ అనంతశయనంఅయ్యంగార్ 'ట్రాఫీ' ఇస్తున్నారు.

"ఎందుకైనా మంచిదని మన ప్రాంతంలో వున్న పోలీస్ కానిస్టేబుల్‌తో స్నేహం చేస్తున్నామే ఎక్కడ పెట్రేనా సైకిళ్లు తమధ్య ఇప్పేమాలుమై పోతున్నవి చూడు!"

జిల్లాకు ఒక నాటక ప్రదర్శన మందిరమైనా నిర్మించాలి

తణుకులో ఆంధ్రనాటక కళాపరిషత్ సభలు: శ్రీ హరిశ్చంద్రప్రసాద్ విజ్ఞప్తి

["ఆంధ్ర పత్రిక" ప్రతినిధి]

తణుకు, ఫిబ్రవరి 20: ప్రతిష్ఠిరిలో కాకపోయినా జిల్లా కోరకటి చొప్పునయినా అన్ని రకాల నాటకాలు ప్రదర్శించేందుకు అనువయిన ప్రదర్శన మందిరాలు నిర్మించాలని శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ నేడు ఇక్కడ ప్రారంభమవుతున్న ఆంధ్ర నాటక కళా పరిషత్తు 21 వ వార్షిక మహాసభలకు వచ్చిన అతిథులకు స్వాగతమిస్తూ విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రనాటకరంగ వజ్రోత్సవాలు, నాటక కళోపోషత్ త్రివిధ వజ్రోత్సవాలు పేటనుంచీ "తిమ్మరాజపురం" లోని శ్రీ ముళ్ళపూడి వెంకటరాయ స్మారక పాలిటెక్నిక్ భవనంలో ప్రారంభమైనవి. శ్రీ పసల సూర్యనారాయణరావు సభాధ్యక్షత వహించారు. ప్రముఖ సినీనటుడు శ్రీ యస్. వి. రంగారావు సభా ప్రారంభంచేశారు. ప్రఖ్యాతిగాంచిన డైరెక్టరు శ్రీ బి. యన్. రెడ్డి అధ్యక్షతి తపహించారు. ప్రముఖులు పందిరాలు శ్రీ కొడవటి కంటి రామయ్య సదివారు. ఆస్థానకవి శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రులవారికి పన్నాలు వంచారు.

శ్రీ హరిశ్చంద్రప్రసాద్ తమ స్వాగతోపన్యాసంలో ఇలా పేర్కొన్నారు:

"తణుకు గ్రామము చాల పురాతన చారిత్రక ప్రసిద్ధగలది. 'వన్నయభిట్టు గారు యజనంబొనరించినపోట జమిచెట్టున్నది తిన్కా తూగుపున' అని పద్యస్తుతిపోయాలు తన గ్రంథమున నుడివియున్నారు. రాజమహేంద్రవరమున రాజ రాజనరేంద్రుని యాస్థాన విద్వాంసుడగు వన్నయభట్టు గోదావరీ మండలాంతర్గత మైన యీ తణుకు గ్రామమునకు సంబంధించి యుండుటయు, ఈ పవిత్ర గోదావరీ తీరమున యజ్ఞము జరిపియుండుటయు మహనీయము వారను శాసనము యజ్ఞకార్యముల పావనమైన యీ గ్రామమున ఈ నాటక కళారాధనము జరుపబడుటకు మిక్కిలి ముదావహమైన విషయము."

"ప్రతిమానవుని జీవితమును భగవంతుడు రచించి ప్రదర్శింపజేసిన యొక నాటకమే. ప్రతినాటకమున మన్నదియు భగవానుడు మాంవుగనే మనభవింపజేసిన యొక జీవితఘట్టమే. నీజమైనజీవితము జరుగుచున్నప్పుడనుభవింపలేని రసానందము అదే జీవితము, నాటకములలో పరిపక్వతకు చెందిపోషింపబడిడి. రగిన నటులచే నభినయింపబడి నప్పుడు చక్కగా ననుభవింపబడుచున్నది. రసపిడ్డిని కల్గించుటలో కావ్యము కన్నా నటనకు గలదు. అందులో దృశ్య కావ్యమునకున్న స్థానము ప్రముఖమైనది. ఈ తత్వము మయిన నాట్యకావ్యము (ప్రదర్శించుచున్నప్పుడు అందు ప్రవర్తమానమయిన సౌందర్య దృశ్యములు మనమానసాన్ని రసప్లావితమొనర్చి, కొరుపబడని నోక ముద్రను హృదయమున అద్దుతుంది. తద్వారా రసజ్ఞుడయిన మానవుడు ఉన్నత పథముల విహరించగలుగుతాడు, ఇది నాటక ప్రయోజనము."

"వేదములందలి సంవాదములు, స్తోత్రములు, యజ్ఞ కార్యములలోని సంభాషణా పురస్సరముగ క్రియాకలాపము మన నాటక రచనమునకు బీజములైనవని పండితులు నుడువుచున్నారు. సంస్కృతములో వెలువడిన, భాస, కాళిదాస, హర్ష, భవభూతుల నాటకములు ప్రపంచములో భారతదేశ విజయ పతాకము నెలకొల్పినవి. మన కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలమును చదివి గయిటేయును పాశ్చాత్య పండితులు నాటకము చదువుచున్నంతసేపు తన మనసు మర్త్యలోకమునుండి స్వర్గలోకమున కేగుచున్నదని పరవశుడై నృత్యము చేసినట!"

"మన ఆంధ్ర నాటకరంగమను యొక్క రూపమును దిద్దతీర్చి దొరసాయికి తెచ్చిన సంస్థ 'ఆంధ్రనాటక కళాపరిషత్తు.' స్వర్గీయులు శ్రీ కళాప్రపూర్ణ నారాయణరావు పంతులు గారు దీనికి పేనము పేంకటరాయ శాస్త్రిగారు అచంచల పాఠ్యాయన శిర్మగారు. బళ్ళారి రాఘవాచార్యులుగారు, వజ్రగర నోలందరావుగారు, కొత్తపల్లి లక్ష్మీనరసింహారావుగారు మొదలగు ఈ పరిషత్తును పాలించారు. వీరందరూ పేకటారి, పల్లవల్లి, ఈ యుగపు ముగ్గురు సంస్థాపకులు అనదగినవారు శ్రీ వేంకటాచల శాస్త్రి, రామబ్రహ్మం రెడ్డి ప్రభృతులు పాలించారు. శ్రీరంగనాయకమ్మ, కాళ్ళకూరి నారాయణరావు ప్రభృతులు అధ్యక్షులయినారు."

"ప్రస్తుతము నా అధ్యక్షతన ఈ పరిషత్తు నడుపబడుచున్నది. ఈ పరిషత్తు ఆధ్వర్యమున ఆంధ్ర నాటకరంగ వజ్రోత్సవాలు, నాటక కళోపోషత్ త్రివిధ వజ్రోత్సవాలు జరుపబడినవి. ఈ సభలు నాటకరంగ పునరుద్ధరణకు దోహదమగునని నమ్మి ఈ సభలకు నాకు ఆహ్వానమిచ్చిన తణుకు పౌరులకు నా కృతజ్ఞతలు."

"ఆంధ్ర నాటకరంగ పునరుద్ధరణకు ఈ సభల

సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు

విజయవాడ పౌర విమానాశ్రయం వద్ద ఈ క్రింది లీజు హక్కుల వేలం 25-2-1960 వ తేదీ పగలు 11 గంటకు జరుగుతుంది. వేలం విజయవాడ పౌర విమానాశ్రయం ఇన్‌చార్జి వారి కార్యాలయంలో జరుగుతుంది. లీజు హక్కుల 1-4-1960 తేదీనుండి ఒక సంవత్సరం వరకు ఉంటాయి.

1. గడి కోసుకొనే హక్కులు (82 ఎకరాలు).
2. (ఎ) 2900 తాడిచెట్లు (బి) 288 కూడుచెట్ల ఫలసాయం అనుభవించే హక్కులు.

ఇతర వివరాలు కావలసినవారు ఏ పనిరోజునైనా పగలు 10-4 గం. మధ్య పై ఆఫీసునుండి పొందవచ్చును.

DA-100 (79).

నోటిఫికేషన్
ఆక్సిలియరీ నర్సు-మంత్రసానుల కోర్సు 1960

రాజమండ్రి గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్‌లో ప్రారంభింపబడు పై కోర్సుకు అనర్హత్యార్థులనుంచి దరఖాస్తులు 27-2-60 వరకు కోరబడుతున్నవి. కనీస విద్యార్హతలు (ఎ) పాఠశాలలో మెదటివిడు తరగతులు పూర్తి చేసి ఉండవలెను. లేదా (బి) పై (ఎ) స్థాయికి, ప్రమాణములకు సమానమైన లాంగ్వేజి, లెఖ్ఖలు, సైన్సులలో పరీక్షలో తెలుగు రెండవభాషగా ప్యాస్ ఉండవలెను. శిక్షణ నిమిత్తం ప్రవేశించే తేదీనాటికి 17 సంవత్సరాలకు తక్కువ కాకుండాను ముప్పయి సంవత్సరాలకు మించకుండాను వయస్సు కలిగి ఉండవలెను. ఖాళీల సంఖ్య 15.

దరఖాస్తుదారులు తమ దరఖాస్తు ఎవరు దిసుక వివరములతో సరాసరి సూపరింటెండెంటు, గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి, రాజమండ్రి వారికి 27-2-60లోగా పంపవలెను.

1. పూర్తిపేరు (షిడీఅక్షరములతో)
2. వయస్సు, పుట్టిన తేది.
3. విద్యార్హత, విద్యాయోగ్యత భాష
4. స్వస్థలము
5. అవివాహితా, వివాహితా, విధవా
6. జాబు చేరగల నివాసపు అడ్రసు.

తెలుగులో కోర్సు రెండు సంవత్సరములవరకు జరుగును. కిలెఖుఅయిన ఒక్కొక్క విద్యార్థికి నెలకు రు.50లు సెయి ఫెండు ఇవ్వబడును. రాజమండ్రి గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ సూపరింటెండెంటుచే కోరబడిన పక్షంలో అభ్యర్థినులు తమ స్వంతి ఖర్చుమీద రాజమండ్రి గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ సెలెక్షన్ కమిటీ యెదుట ఇంటర్వ్యూకు హాజరయేందుకు సిద్ధపడి ఉండవలెను.

(సం) జి. రాధాకృష్ణరెడ్డి,
యం.బి.బిఎస్.
సూపరింటెండెంటు.

గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్, హాస్పిటల్, రాజమండ్రి. 12-2-60.

వేలం నోటీసు

తూర్పుగోదావరిజిల్లా పరిషత్తువారి యాజమాన్యములో నున్న గర్భసత్రములు, యితరభూములు వ్యవసాయము చేసుకొనుటకు కౌలుహక్కు ది 1-4-60 తారీకునుండి 6 సం॥ రములకు బహిరంగముగా వేలం వేయబడును.

వేలం షరతులు ది. 22-2-1960 తేదీగల తూర్పుగోదావరిజిల్లా గెజిటు ప్రత్యేక పబ్లిమెంటులో ప్రచురింపబడును. పదిరు ప్రచురణవరకులు వగైరాలు యావత్తు కాకినాడ, కొత్తపేట జిల్లా పరిషత్తు లైసెన్సు ఇన్‌స్పెక్టరి వద్దను, జిల్లాపరిషత్తు ఆఫీసులోను ఉచితముగా దొరకును.

వలము తేదీలు కౌలును, స్థలములు వేలము వేయు భూముల వివరములు జిల్లా పరిషత్తుఆఫీసువారు తెలుసుకొనవచ్చును.

(సం) బి. బాలకృష్ణమూర్తి,
కార్యదర్శి.

తూర్పుగోదావరిజిల్లాపరిషత్ కాకినాడ

జమ్మలమడుగు పంచాయతి
వేలము నోటీసు

జమ్మలమడుగు పంచాయతీ 1960-61 సంవత్సరమువకు ఈ క్రింద కనబరచిన పనులు బహిరంగ వేలములు 26-2-60 తేదీన వేయబడునని ప్రకటించియుంటిమి. పదిరు బహిరంగ వేలములు 26-2-60 కి బదులు 1-3-60 వ తేదీ మంగళవారము పాయంత్రము 3 గంటలకు జమ్మలమడుగు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసు వారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని వేయబడును. పాడదలచినవారు ఈ క్రింద కనపరచిన ధరావతు పంచాయతీ ఆఫీసులో చెల్లించి పాట పాడగలయును. పూర్తి వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికోనవచ్చును.

వివరములు	కట్టవలసిన డిపాజిట్టు
(a) దిన మార్కెట్టు	రు 60/-
(b) బండ్లమెట్ట	రు 80/-
(c) మోటారు స్టాండు	రు 100/-
(d) జంతువధశాల, మాంసపు మార్కెట్టు	రు 50/-

పెండర్లు

II ఈ పంచాయతికి 2 కనువు బండ్లు, 1 మైలుబండి వాటికి మనుష్యులనుపట్టి యియాటకును. వీలు వేసిన పెండర్లు 29-2-60 తేదీ ఉదయము 10 గంటల నుంచి పాయంత్రము 3 గంటలవరకు తీసికొనబడును. డిపాజిట్టు చెల్లించని పెండర్లు అంగీకరించబడవు.

వివరములు	పెండరు డిపాజిట్టు కట్టవలసిన మొత్తము
(a) ఒక్కొక్క కనువుచెత్తి బండికి	రు 100/-
(b) మైలుబండికి	రు 100/-

(సం) పి. వెంకటరెడ్డి
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తుంగభద్రబోర్డు: (ఇర్రిగేషన్ బ్రాంచి)
చిట్ పెండరు నోటీసునకు సవరణ

క్రింద కనబరచిన పనులకు పిలువబడిన "చిట్ పెండరి నోటీసు"లో దిసుక తెలిపిన సవరణలు చేయబడినవని తెలియజేయడమైనది.

పని పేరు	పెండరు తీసికొనుటకు ఆఖరు తేదీ	పెండరుఫారములు అమ్మకం ఆఖరు తేదీ
1	2	3
1. మైలు 9-2-820 నుండి 10-4-110 వరకు హైలెవల్ కెనాల్ త్రివ్వుట.	26-2-60	25-2-60
2. మధ్యరక ఆదాయ గ్రూపునకు చెందిన వారికి తుంగభద్ర డాం వద్ద రెసిడెన్షియల్ క్వార్టర్సు కట్టుట.	26-2-60	25-2-60

ఇతర షరతులలో మార్పు లేదు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
ఇర్రిగేషన్ బ్రాంచి, తుంగభద్ర బోర్డు.
తుంగభద్ర డాంసైట్ పి. ఓ.

మీ వద్ద
చరిత్రాత్మకమైన
పత్రములు, వ్రాత ప్రతులు
ఉన్నవా?

ఉన్నయెడల, మీ చారిత్రకత్వమునకు మీరు చేయవలసిన ముఖ్య విధి యొకటి ఉన్నది. అనేక అమూల్యపురాతన పత్రములు ఇండియాలో నలుమూలల ప్రజలవద్ద వున్నవి. ఇవి జాగ్రత్తగా పదిలపరచక ఉపయోగింపబడక, వ్యర్థమైపోనున్నవి. శిథిలాంత్యక్రతికి పాంప్రదాయములకు యివి చిహ్నములు. వీనిని శాస్త్రీయ పద్ధతులపై భద్రపరచనున్న యెడల, ఇవి యెందరకు పనికిరాని శిథిలమై పోగలవు.

పురాతన సాంస్కృతి, పూర్వ చరిత్రకు సంబంధించిన యీ అమూల్య పత్రములు పదిలపరచుటకై భారత జాతీయ ప్రాతి దస్తావేజులశాఖవారు వినిని బహుమతిగా స్వీకరించు, క్రయముచేసి యైన పొందుటకై ప్రయత్నించుచున్నారు. వీరి ప్రయత్న ఫలితముగా యిప్పటికి సుమారు రెండు వేలకు పైగా యిట్టి వ్రాత ప్రతులు, పత్రములు యీ శాఖవారు పొందియున్నారు. కాని యింకా అనేక విలువైన ప్రతులు ప్రజల వద్దనే వున్నవి.

వీనిని బహుమతిగా పైశాఖవారు అంగీకరించి, స్వంతదారులు కోరినచో, వీనిని వారి పేరున పదిలపర్చెదరు. ఉచితముగా బహూకరించుటకు యిష్టపడనివారికి, యీ శాఖవారు, కొంత ద్రవ్యమిచ్చి వానిని కొనుటకు సిద్ధముగా నున్నారు. కాని విలువమాత్రము పరమముగా నున్న వానినే కొనెదరు.

స్వంతదారులు, ఉచితముగా గాని, మూల్యమునకు గాని యిచ్చుటకు అంగీకరింపకున్నచో, యీ శాఖవారు వానికి మైక్రో ఫిల్ము ప్రతులు తీసికొనెదరు. ఇందుకై వారివద్ద కొన్ని దినములకాలము పై ప్రతులను వుంచగోరుతున్నారు. ఇందుకుకూడా అంగీకరించనిచో, "అవి వున్న చోటనే" మైక్రో ఫిల్ములు తీయుటకు యేర్పాటు చేయగలరు.

ప్రజలు, మనదేశ సాంస్కృతికి సంబంధించిన పురాతన సంప్రదాయ ప్రసిద్ధమైన పత్రముల పదిలపరచుటలో జాతీయ ప్రాతి దస్తావేజుల శాఖవారితో సహకరించుదరని ఆశించబడుచున్నది.

నేషనల్ ఆర్కైవ్స్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
జనపథ్, న్యూఢిల్లీ.

DA 59/485

తిరుపతి, తిరుమలదేవస్థానము

శ్రీ వేంకటేశ్వరస్వామి, పద్మావతి దేవిగార్ల ఎంబోస్డ్ ప్లాస్టిక్ పటములు, అచ్చములలో బొంచి, ప్లాస్టిక్ ఫ్రేం డుతో, సుమారు 12000 సప్లయి చేయుటకు 25-2-60 తేదీనగాని లేక అంతకు ముందుగాగాని చేరునట్లు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. వివరములకు: ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. దేవస్థానములు, తిరుపతి, చిత్తూరు జిల్లా వారికి వ్రాయగోరబడినది.

సి. అన్నారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు
కాకినాడ

1960-61 సంవత్సరపు తూర్పుగోదావరి జిల్లా పరిషత్ ఆఫీసుయొక్క ప్రింటింగు మరియు బైండింగు పని చేయుటకు సీలు వేయబడిన టెండర్లు జిల్లా పరిషత్ ఆఫీసులో 2-3-1960 తేది పాఠం కాలము 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరు ఫారములు, మరితలు సరియు ఆఫీసు పనిదినము కాలములో దరఖాస్తుపై తీసుకొనవచ్చును.

(సం) బి. బాలకృష్ణమూర్తి
కార్యదర్శి.

తూర్పుగోదావరి జిల్లా పరిషత్
కాకినాడ, 13-2-60.

బెంగుళూరు స్మాల్‌కాజెస్ కోర్టు
SC No. 127/59

వాది: పొబ్బతి కృష్ణయ్య శెట్టి & సన్స్. ప్రతివా॥: చిన్నవీరయ్య S/O గాజాల పల్లి చిన్నవీరయ్య. జట్టలకు దక్కం, జోగిరెడ్డివారిపల్లె బక్కపల్లి తా॥. కడప జిల్లా

(ప్రతివాదులనుండి రు 290.05, కోర్టు ఖర్చులు, ప్రస్తుతపు వడ్డీ రాబట్టుటకు వాదిపై దావా దాఖలు చేసినవారయినందు, సదరు దావా 29-2-60 కి వాయిదా వేయబడినదనియు, ప్రతివార్లు హాజరుకావలసియనియు, ప్రతివార్లు హాజరుకాక తమ అపకారంగల పీడరద్వారా హాజరుకావలసినదనియు. అట్లు గాకున్నచో ఎక్సుపార్టీగా విచారించి తీర్మానింపబడునదనియు నోటీసు యివ్వడమైనది. (కోర్టు ఉత్తర్వుతో)

గణేశరావు & సుందరస్వామి.
వాదుల అడ్వకేట్లు, బెంగుళూరు.

తిరుపతి మునిసిపాలిటీ
ప్రకటన

తిరుపతి మునిసిపల్ ఆఫీసులో 15-3-60 తేదీ ఉ॥ 9 గం॥కు బహిరంగ వేలములో ఈ క్రింద తెలిపిన మునిసిపల్ ఫారములు విక్రయింపబడును.

మునిసిపల్ కొయగూరల మార్కెటు. బండ్లపిట్టలు, బస్సుస్టాండు, కసాయిశాలలు, మాంసపు మార్కెటు, చేపల మార్కెటు, మునిసిపల్ ప్రాంతములో పందుల పెంట ప్రోగుచేసుకొనుహక్కు. బస్సుస్టాండు సాలు బగైరాలు. వేములో పాట పాడదలచినవారు, పాటకు ముందుగా నిర్ణయించబడిన సెక్యూరిటి డిపాజిట్టు మొత్తమును చెల్లించవలెను. కావలసిన యితర వివరములు 28-1-60 తేదీగల చిత్తూరుజిల్లా గెజిటులో ప్రకటన చూడవలెను. దరఖాస్తు చేసినవారికి యీ ప్రకటన కాపీలు పంపబడును.

మునిసిపల్ కమీషనరు.

వేలం నోటీసు

ఏలూరు తాలూకా, పెదపాడు పంచాయతీసమితి యాజమాన్యమునగల కొనుమాకలంక పెనమర్రు గ్రామాడిచెరువులో 1-4-60 నుండి 31-3-61 వరకు చేపలు పనులు చేసుకొనుహక్కు, ది 26-2-60 తేదీని మధ్యాహ్నం 2 గంటలకు త్రీ పత్రములని పత్రికాపత్ర పెడపాడు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాటపరతులు, విధులు తెలియజేయు నోటీసులు సమితి ఆఫీసునందు, త్రీ పత్రగ్రామ పత్రికాపత్రము, యితర అవసరప్రదేశములందును ప్రచురణచేయబడినవి. మరియు వివరములు తెలుసుకొన దలచినవారు సమితి ఆఫీసులో పనిచేయు వేళల వచ్చి తెలుసుకొనవచ్చును.

(సం) ము. పల్లంరాజు,
బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు పెదపాడు.

భీమునిపట్నము మున్సిపాలిటీ
(1) వేలము నోటీసు

ఈ మున్సిపాలిటీ తాలూకు ఇస్సుపాండు, కొర్టుస్టాండు సైటు పాయలు డిపార్టుమెంటు, బంకులు బగైరా 1960-61 సంవత్సరము తాలూకు లీజు వేలము పాటలు ది 2-3-1960 బుధవారము మధ్యాహ్నము 3 గంటలకు. అవుపరము అయిన దరిమిలా రోజులలో మున్సిఫల్ ఆఫీసువద్ద కమీషనరుగారిచేగాని వారి వల్ల అధికారము పొందినవారిచేగాని బహిరంగముగా వేలము వేయబడును. వివరములు మున్సిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

(2) టెండరు నోటీసు

1960-61 సంవత్సరమునకు కావలసిన సీమనరీ, ఇత్తడి సప్లయి, పబ్లికు హెల్తు హామనులు, ప్రింటింగు బగైరా (Supplies And Services) కు టెండర్లు 2-3-1960 బుధవారము మధ్యాహ్నము 4 గంటలవరకు మున్సిపల్ కమీషనరు గారిచేగాని వారిచే అధికారము పొందబడిన వారిచేగాని తీసుకొబడును. ఇతర వివరములు మున్సిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

డి. ఆర్. ఎం.వి.ఎస్ చంద్రపతిరావు
మునిసిపల్ కమీషనరు,
మున్సిపల్ ఆఫీసు, భీమునిపట్నం

హైదరాబాదులో అమెరికన్ జానపద సంగీతకచేరి

మద్రాసు, ఫిబ్రవరి 19: ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న అమెరికన్ జానపద గాయకులు వలసురు, పండ్రో-అమెరికన్ సొసైటీ ఆధ్వర్యాన హైదరాబాదులో ఫిబ్రవరి 22 వ తేదీ సోమవారం నాడు పాటకచేరీ చేయనున్నారు.

ఈ బృందంలో ఒక స్త్రీ ముగ్గురు పురుషులు ఉన్నారు. వీరు ఫిబ్రవరి 20 వ తేదీని హైదరాబాదుచేరి అక్కడి నుండి బెంగుళూరు మొదలైన దక్షిణ భారత కేంద్రాలకు 23 వ తేదీన బయలు దేరుతారు.

వివిధజాతుల నుంచి ఉత్పన్నమయిన పలు అమెరికన్ జానపద గేయాలను వారు పాడతారు. ఆంగ్లేయ ద్వీపదలు, సాగర గేయాలు, ఆఫ్రో అమెరికన్ పాటలు, దక్షిణ పశ్చిమ అమెరికా ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన ఫ్రెంచి, స్పానిష్ కీర్తనలు అలాపిస్తారు.

ఈ బృందంలో ఏకైక పథ్యురాలు మేరిలిన్ షిల్డ్ అమెరికన్ సాంస్కృతిక ప్రభావం కలిగిన అనేక జానపదాలను పాడి, ప్రేక్షకులను మధురగీతాలతో తన్మయులను చేసి విషాద గేయాలతో హృదయాలు ద్రవింపచేయగల సమర్థురాలు. కాబాయ్ పాటలు పాడటంలో పేరెన్నికగన్న కిస్కో హూస్టన్ మధురగానాన్నికూడా ఇందులో వినవచ్చు. అయిన "జానపద గాయకులలో అందెవేసిన చెయ్యి" అని ప్రతీతి.

జంటగాయకులు సాన్నీ బెర్రీ, బాబ్ మెక్ ఫీ నీగ్రో తత్వాలను, బ్లూస్ గేయాలను పాడటంలో అరితేరినవారు. న్యూయార్క్ కాస్మోగేహాల్ లోనూ, సాక్రమెంటో ఎడిన్‌బర్గ్ ఫెస్టివల్లోనూ వీరు పాటకచేరీలు జరిపి అక్కడి ప్రేక్షకులను ఆనందాబ్ధిలో ఓలలాడించారు.

హాళ్ళాన్నికాలాయింగ్ సానీ బెర్రీ ఇప్పు, తక్కిన ముగ్గురూ గిటార్ వాయిస్తారు.

(పెసిడెంట్ ఐసెన్‌హోవర్ పాంసంస్కృతి సంరక్షణల కార్యక్రమం క్రింద ఈ అమెరికన్ జానపద గాయకులు డిసెంబర్ 16 వ తేదిని బొంబాయి వచ్చి ఈ దేశంలో మూడు నెలలు పర్యటన చేస్తున్నారు.

అనుమానాస్పదమైన పరిస్థితిలో నర్సు మృతి
బందరు ఆస్పత్రిలో సంఘటన

బందరు, ఫిబ్రవరి 8: ఇక్కడ జిల్లా ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తున్న కుమారి మీనాక్షి (వయస్సు 20 సం॥) జనవరి 31 వ తేది మధ్యాహ్నం 12-30 గంటలకు ఆస్పత్రిలో మృతి చెందినది.

నర్సుల వసతిగృహంలోని ఆమె గది నుంచి, కుమారి మీనాక్షిని గతి తప్పి 30 వ తేదీరాత్రి 11-30 గంటలకు ఆస్పత్రికి తీసుకొనివచ్చి చేర్చారనీ అస్పష్టమైన స్పృహలో లేదనీ తెలిసింది. మరుసటి రోజు ఆమెగదిలో ప్రక్క క్రింద ఒక సిరెంజి, ఖాళీసుందుసీసా కొన్ని ఉత్తరాలు కనిపించగా వాటిని వైద్యశాఖాధికారికి అందజేశారట.

కుమారి మీనాక్షి సమాజమైన పరిస్థితులలో మరణించినట్లు నిపించలేదని కారణంగా అధికారుల దర్యాప్తు జరుగుతోందట. తెలాలినుంచి వచ్చిన ఆమె తల్లి దండ్రులకు శవాన్ని అప్పగించారట.

ఇక్కడ తెనుపడుతున్న ఇబ్బందులను గూర్చి కుమారి మీనాక్షి జనవరి 28-వ తేదిన తన తల్లిదండ్రులకు ఒక కార్డు వ్రాసిందని తెలిసింది. స్వ. వి.

హెర్టర్ ఆశాభావం

వాషింగ్టన్, ఫిబ్ర 17. ఆఫ్రికా స్వేచ్ఛ పరిపాలన సాధించడానికి ఆఫ్రికాలో సాగుతున్న సంగ్రామం అమెరికనులకు హర్షదాయకమని విదేశాంతర మంత్రి క్రిస్టియన్ హెర్టర్ నేడు ప్రతినిధులసభ విదేశీ వ్యవహారాల పంపు సమావేశంలో ప్రవచించినారు చేర్కొన్నారు:

ఆఫ్రికా ప్రజలు తాముకోరిన స్వతంత్రతను నెలకొల్పుకొనడంలో అమెరికా సహాయపడడం అమెరికాకు శ్రేయస్కరమనికూడా చెప్పారు.

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చుని వుండప్పుడు, హోమ్ స్టడీ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.

Indian Homoeopathic College,
(AM) Jullundur City.

వేలం నోటీసు

మునిసిపల్ అకౌంటంటు కోడులోని 177 వ ఆర్టికలుక్రింద కాకినాడ మునిసిపలు కమీషనరు ప్రకటన.

1960-61 అధికార సంవత్సరమునకు మార్కెట్లు, బండ్లు, బస్సుస్టాండులు, కసాయిశాలలు బగైరాలలో గుమాస్తాల పనులు చేయు హక్కును 9-3-60 తేదీ ఉదయం 9 గంటకు మరియు అవసరమైనచో ఆ తరువాతి రోజులలోనూ, కాకినాడ మునిసిపలు కమీషనరు లేక వారి అధికారము పొందినవ్యక్తి బహిరంగ వేలంలో విక్రయించబడగు. విక్రయ నిబంధనలు, యితర వివరాలు ఆఫీసు పనిచేయు రోజులలో కాకినాడ మ్యునిసిపలు ఆఫీసులో చూచుకొనవచ్చును లేదా దరఖాస్తు చేసి తెలుసుకొనవచ్చును.

(సం) సి. వి. సుబ్బయ్య చౌదరి,
కమీషనరు, కాకినాడ.

క్రీడారంగం

జాతీయ హాకీ పోటీలు:

సెమిఫైనల్‌కు సర్వీసెస్ చేరిక
బొంబాయిపై విజయం: 4-2

కలకత్తా, ఫిబ్రవరి 18: జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో నేడు ఇక్కడ సర్వీసెస్ జట్టు 4-2 గోల్సుతో బొంబాయిని ఓడించి సెమిఫైనల్ రౌండు చేరుకొన్నది. క్వార్టర్ ఫైనల్‌లో ఈ జట్టుకు పోటీ జరగడం ఇది రెండవ పర్యాయం.

ప్రథమార్థంలో బొంబాయిజట్టు ఆధిక్యం సాధించినది. బొంబాయి బృందం రెండు గోల్సు, సర్వీసెస్ ఆటగాళ్ళు ఒక గోలు చేశారు. ద్వితీయార్థంలో సర్వీసెస్ జట్టు ద్వితీయార్థంలో మూడు గోల్సు చేసి విజయం సాధించినది.

బొంబాయి: పూన సెంటర్ ఫార్వర్డ్ డీమెల్లో, రైట్ అవుటు బిత్తా చెరో గోలు, సర్వీసెస్: పఠాన లెఫ్ట్ అవుటు భోలా రెండు గోల్సు. రైట్ హాఫ్ జకి ముఖ్, లెఫ్ట్ ఇన్ పీటర్ చెరొక గోలు చేశారు.

బొంబాయి ఫార్వర్డ్సు చాలా సమర్థంగా ఆడినారు. ఆటలో ఆఖరి నిమిషాలవరకు వారిదే పైచేయిగా ఉన్నది. అయినా బొంబాయి ఒటమి చెందడానికి గోల్ కీపర్ ఆర్ శ్రీవాస్తవ్ చాలావరకు కారణం.

సర్వీసెస్ ఫార్వర్డ్సులో పీటర్, భోలా, జస్వంత్ సింగ్ విశేషమైన ప్రతిభ ప్రదర్శించారు.

జట్టు: సర్వీసెస్-లక్ష్మణ్; మూర్తి, కాంతారామ్; దలిముఖ్, హర్పాల్ సింగ్, భగవాన్ జే డోగ్రా, హరిపాల్, జస్వంత్ సింగ్, పీటర్, భోలా.

బొంబాయి-ఆర్ శ్రీవాస్తవ్; పీటర్ జోసెఫ్, జి. గొన్సాల్వెస్; బి. కార్వాల్లో, జె డీమెల్లో, జి. పెరుమాల్; బిత్తా, అరోరా, డీమెల్లో, రామదాస్, మార్క్ రెడ్డాస్.

అంపైర్స్-బి. ఎన్. ఘోష్, ఉపాధ్యాయ.

సెమిఫైనల్ రౌండులో సర్వీసెస్, బెంగాల్ జట్లకు పోటీ జరుగుతుంది.

ఒలింపిక్స్‌కు హాకీజట్టు ఎన్నిక
శిక్షణ గరపడానికి ఏర్పాటు

కలకత్తా, ఫిబ్రవరి 18: ఒలింపిక్ పోటీలలో పాల్గొనే హాకీజట్టును ఎన్నుకొనడానికి ప్రాతిపదికగా ఆటగాళ్లకు శిక్షణ గరిపే నిమిత్తం నాలుగుమండల శిబిరాలు నిర్వహించడానికి భారత హాకీ సమాఖ్య నిశ్చయించినది. ఉత్తరమండల శిబిరాన్ని పాటియాలాలో, తూర్పు మండలశిబిరం లక్నోలో, దక్షిణమండల శిబిరం బెంగుళూరులో లేదా మద్రాసులో, పశ్చిమమండల శిబిరం బొంబాయిలో తేదీ పూనాలో ఏర్పాటు చేస్తారు.

ఆయా మండలాలలో చేరిన రాష్ట్రాలు ఇలా ఉన్నవి:

ఉత్తరం-పంజాబ్, పాటియాలా, ఢిల్లీ, రాజస్థాన్, మధ్య భారత్ భోపాల్, బిహార్‌కోసల.

తూర్పు-ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్, అస్సాం, ఒరిస్సా, రైల్వేలు.

పశ్చిమమండలం-బొంబాయి, మహారాష్ట్ర, విదర్భ, గుజరాత్, సౌరాష్ట్ర.

దక్షిణం-మైసూరు, మద్రాసు, హైదరాబాదు, ఆంధ్ర, కేరళ, సర్వీసెస్.

ఈ తరమండల శిబిరాన్ని హార్బయిల్ సింగ్, స్వామీజగన్నాథ్ తూర్పుమండల శిబిరాన్ని హనూలీ ముఖర్జీ కిషన్‌లాల్; పశ్చిమమండల శిబిరాన్ని జె. జేమ్సన్, దక్షిణమండల శిబిరాన్ని సైనక్స్, ధ్యాన్‌చంద్ నిర్వహిస్తారు.

ఈ శిబిరాలు మూడు వారాలపాటు నిర్వహిస్తారు. తరువాతి బొంబాయిలో గోల్డ్ కప్ టూర్నమెంటు సందర్భంలో అంతర మండల పోటీలు జరుపుతారు. ఆ తరువాతి తిరిగి జూన్ నెలలో మరొక శిక్షణ శిబిరం నిర్వహించి, ఆ కార్యక్రమం సమాప్తమైన పిదప ఒలింపిక్ జట్టును ఎన్నుకొంటారు.

ఆయామండల శిబిరాలలో పాల్గొనే ఆటగాళ్ళను ఈ దిసుక చేర్కొన్న వారు ఎన్నుకొంటారు:

ఉత్తరం-గురుబక్స్ సింగ్, వాల్టర్ పి. పి. జైన్, ఎ. ఎమ్. టి. అన్సారి. దక్షిణం-దియాకిషన్, పి. ఎమ్. శేకావాలా, ఎస్. ఎమ్. సేన్. తూర్పు-ఎన్. జేమ్సన్ లేక ఎస్. దత్తా, డాక్టర్ ఎ. ఇ. ఫిటర్జీ, పి. కె. మధుర్. పశ్చిమం-ఎన్. జె. పర్యాలా, పి. జేమ్సన్, జె. డి. ఇరాని, గ్రూప్ కెప్టెన్ ఒ. పి. మెహరా.

ఏడ్రియన్ బే పై జె. ముఖర్జీ గెలుపు
సి. సి. ఐ. టెన్నిస్ పోటీలు

బొంబాయి, ఫిబ్రవరి 18: భారత క్రికెట్ క్లబ్ (సి. సి. ఐ.) ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో నేడు జరిగిన పోటీల ఫలితాలు ఇలా ఉన్నవి

పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్-ఆర్. కృష్ణన్ 6-3, 6-2 స్కోరుతో ఇ. అర్జన్ (యుగోస్లావియా); జె. ముఖర్జీ 6-4, 6-6, 6-7 స్కోరుతో ఏడ్రియన్ బే (రోడీషియా)ను; ఎన్ కెట్ (ఆస్ట్రేలియా) 6-2, 8-6 స్కోరుతో ప్రేమ్‌జిత్ లాల్‌ను; డబ్ల్యు. ఉడ్ కాక్ (ఆస్ట్రేలియా) 9-7, 6-3 స్కోరుతో ఆర్. కె. బిల్లి మోరియాను ఓడించారు.

స్త్రీలు సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్: కుమారి డి. అప్పయ్య 6-3, 6-2 స్కోరుతో కుమారి తెరాఉన్‌లిజ్జిని; కుమారి పంజాబి 6-0, 6-3 స్కోరుతో శ్రీమతి ఆర్. రావును ఓడించారు.

పురుషుల డబుల్స్, క్వార్టర్ ఫైనల్స్—డబ్ల్యు. ఉడ్ కాక్, ఎస్. అక్తార్ అలీ 6-4, 6-2 స్కోరుతో ఆర్. ఎస్. భరద్వాజ్, ఇనాందార్‌లను; ఆర్. కృష్ణన్, నియాజ్ ఉల్ లతీఫ్ 6-2, 6-3 స్కోరుతో ఎ. జె. కిరి కుమార్, జె. ప్రభాకర్‌లను; జె. ముఖర్జీ, ప్రేమ్‌జిత్ లాల్ 6-1, 6-1 స్కోరుతో జి. ఘోష్, భోలాను ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్-కుమారి డి. అప్పయ్య, నియాజుల్ లతీఫ్ 6-2, 6-0 స్కోరుతో కుమారి తె. తా. హెచ్. కె. శివదంపానిలను; కుమారి ఇందిరా అయ్యంగార్, అక్తార్ అలీ 6-3 6-3 స్కోరుతో శ్రీమతి రామ్‌బత్రాలను ఓడించారు.

వెస్టిహాల్ బౌలింగ్ ప్రతిభ
69 పరుగులకు 7
మూడవ టెస్టులో ఇంగ్లండ్ 277 పరుగులకు అవుటు

కింగ్‌స్టన్ (జమైకా), ఫిబ్రవరి 18: వెస్ట్ ఇండీస్‌తో మూడవ టెస్టులో రెండవరోజు నేడు ఇంగ్లండుజట్టు మొదటి ఇన్నింగ్సులో 277 పరుగులకు అవుటు అయినది. ఆటముగిసేసరికి వెస్ట్ ఇండీస్ జట్టు రెండు వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది.

ఇంగ్లండు ఓపెనింగ్ బాట్స్‌మెన్ కౌన్సిల్ కాజే 114 పరుగులు చేశారు. ఓపెనింగ్ బాట్స్‌మెన్‌గా ఆడడం ప్రారంభించిన తరువాత కాజే 100 పరుగులు చేయడం ఇది మొదటిసారి. కాజే దాదాపు ఏడుగంటలపేపు బాట్ చేశారు. 11 బౌండరీలు కొట్టినారు.

వెస్ట్ ఇండీస్ ఫాస్ట్‌బౌలర్ వెస్లీహాల్ 69 పరుగులకు ఏడు వికెట్లు తీసుకొన్నారు.

వెస్ట్ ఇండీస్ జట్టులో హంట్, కన్హాయ్ అవుటు అయ్యారు. మెక్‌మోరిస్, గారీ ఫీల్డ్‌బాబర్ బాట్ చేస్తున్నారు.

స్కోరు వివరాలు:

ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు—	
జి. పుల్లర్ (హాల్)	19
ఎమ్. సి. కౌన్సిల్ (రామదిన్)	114
కె. ఎఫ్. బారింగ్టన్ (వాట్సన్)	16
పి. బి. హెచ్. మే (హాల్)	9
ఇ. ఆర్. డెక్‌సర్ (హాల్)	25
ఎమ్. జె. కె. స్మిత్ (హాల్)	0
ఆర్. ఇల్లింగ్‌వర్త్ (హాల్)	17
ఆర్. స్వాన్సన్ (హాల్)	0
టూమన్ (రామదీన్)	17
అలెన్ (నాట్ అవుటు)	80
జి. బి. బ్రహ్మాన్ (హాల్)	13
ఎక్‌స్ట్రా	17.
మొత్తం	277.

వికెట్టు పడ్డ సమయాలు 1-28, 2-54 3-68, 4-113, 5-113, 6-165, 7-170, 8-215, 9-245.

బౌలింగ్ వివరాలు:

హాల్	31 2-8-69-7
వాట్సన్	29-7-74-1
రామదిన్	28-3-78-2
స్కార్లెట్	10-4-13-0
సాబర్స్	2-0-14-0
సోలమన్	4-1-12-0

జాతీయ వ్యాయామపోటీలకు
ఆంధ్ర జట్టు ఎన్నిక

విజయవాడ, ఫిబ్రవరి 18: ఈనెల 25-వ తేదీనుంచి ఢిల్లీలో జరుగనున్న జాతీయ వ్యాయామ క్రీడల పోటీలలో ఆంధ్ర తరిపున పాల్గొనడానికి ఆంధ్ర అమెచ్యూరి ఎథ్లెటిక్ సంఘం ఈ దిసుక పేర్కొన్నవారిని ఎన్నుకొన్నదని గౌరవ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణమూర్తి తెలియపరుచుచున్నారు.

పురుషు

దగ్గు మరియు రొంపకు
సత్వరమైన మరియు
పూర్తియైన ఉపశమనమ
విచ్చుటకు దివ్యమైనది

సిరోలిన్

సిరోలిన్‌లో హానికరమైన మత్తుమందులు వేర్పుడలేదు కనుక దానిని కుటుంబములో పిన్నపెద్దా అందరూ భయము లేకుండా వాడవచ్చును. అది చికాకుపెట్టే కఫమును కరిగించి, గొంతుక వాపునుతగ్గించి వత్వరముగా, పూర్తియైన ఉపశమనము కలిగించును.

కాఫ్
రొంపవలన లేక గొంతుక మరియు గుండెలు తడ్పుట వలన ఏ విధముగా వచ్చే దగ్గునైనా ఉపశమింపచేయడము పరిపాటి. దానికి మూలకారణము తీసివేయాలి. సిరోలిన్‌లో కేవలక్రిమినాశక ఔషధములు దగ్గును కలిగించే రోగక్రిములను నాశనముచేయును.

సిరప్
సిరోలిన్ ఉత్తమ దగ్గు నివారిణి మరియు అది త్రాగుటకు కూడ కమ్మగా ఉండును. పిల్లలుకూడ ఎల్లప్పుడూ ఒక సిరోలిన్ సీసాను ఉంచండి.

దగ్గును, రొంపకు రేకమంతా వాడే కుటుంబ ఔషధము

తయారీదారులు: వాల్టాప్ లిమిటెడ్

ఇటీవల నెల్లూరుజిల్లా కోట గ్రామం దర్శించినప్పుడు గవర్నరు శ్రీ భీమ్‌సేన్‌సచార్ బహిరంగసభలో ప్రసంగించారు. వేదికమీద ఉన్నవారు కోట పంచాయతీ అధ్యక్షుడు, జిల్లాపరిషత్తు ఉపాధ్యక్షుడు అయిన శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి.

వ్యవసాయం విషయంలో నూతనపంథా అవసరం

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు మాజీమంత్రి శ్రీ అజిత్ ప్రసాద్‌జైన్ సలహా

కాన్పూర్, ఫిబ్రవరి 17: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయంవిషయంలో ఒక 'నూతన పంథా' అనుసరించాలని మాజీ కేంద్ర ఆహారమంత్రిగా వుండిన శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ అన్నారు.

ఇక్కడి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో స్నాతకోపన్యాసం చేస్తూ శ్రీ జైన్ ఇట్లా అన్నారు: మన దేశం వ్యవసాయం విషయంలో రెండు వేల ఏండ్లనాటిపాతపద్ధతినే అనుసరిస్తోంది. ఎన్నో వ్యవసాయ పంటలు ఎంతో ప్రయోజనకరమైన పరిశోధనలు పొగిస్తున్నాయి కాని ఆ పరిశోధనల ఫలితాలు రైతులకు తెలియటం లేదు. అంటే ఆ పరిశోధనా అధికారం చేయటానికి ఉపకరించే అధునిక పద్ధతులను రైతులకు తెలపటానికి తీగిన ఏర్పాట్లు జరగలేదన్నమాట.

కేంద్ర ప్రభుత్వంలో అయిదేండ్లు ఆహారమంత్రిగా వుండి గడించిన అనుభవాన్నిబట్టి, ప్రభుత్వం వ్యవసాయం విషయంలో తన ప్రస్తుతధోరణి లేదని నిస్సంకోచంగా చెప్పగలను. వ్యవసాయ వ్యవహారాల నిర్వహణ పక్షపాతంగా జరిగేటట్లు చేయగానికి 2 కోట్లరూపాయలు వెచ్చించాలని సలహా కమ్ నూచించింది. కాని ప్రభుత్వం ఇంతవరకూ అంగుకు ఏమీ మంజూరుచేయలేదు.

రైతులు కొత్తగా పంచిపెట్టబడుతూ వ్యవసాయం చేయాలంటే ముందు రైతులకు కొలవలసిందేమిటో వ్యవసాయ నిపుణులు, ప్రభుత్వమూ తెలుసుకోవాలి. రైతులకు పాధారణంగా కొనవలసిన శాస్త్రీయ పైన ఎగువులు, మంచిరకం విత్తనాలు, కొత్త రకం పరికరాలు కొన్ని పరపతి సౌకర్యాలు.

ప్రభుత్వం పారిశ్రామికులకు కొత్త ఫ్యాక్టరీలు పెట్టటానికి కోటానుకోట్ల రూపాయలు ఇచ్చి తోడ్పడుతుంది. వారికి ఇవ్వరాదని నేను అనటం లేదు. కాని అట్లాగే రైతులకుకూడా తోడ్పడాలంటాను. అట్లాచేసినే ఆహారోత్పత్తి పెరుగుతుంది. మూడవప్రణాళికలో వ్యవసాయానికి ప్రధాన ప్రాధాన్యంఇచ్చి, వివిధ పథకాలను త్వరితంగా అమలుచేయటానికి చాలినంత సొమ్ము కేటాయిస్తారని ఆశిస్తాను.

చైనాతో సరిహద్దు తగాదా

కమ్యూనిజానికి సంబంధం లేదని నెహ్రూ జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: చైనాతో సరిహద్దు తగాదాకు, కమ్యూనిజానికి సంబంధం ఏమీలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ న్యూస్‌వీక్ పత్రికా విలేఖరితోట్లో చెప్పారు.

"ఇప్పుడు తమక్రింద భూభాగం ఎల్లప్పుడూ తమక్రిందనే ఉండాలన్న సత్యం చైనాప్రజలది" అనికూడ నెహ్రూ అన్నారు.

"చైనాతో మీ తగాదా స్థానికమైనదేనా లేక కమ్యూనిస్టులు కావాలని అనుసరిస్తున్న విధానానికి ఫలితమా? కావాలనుకుంటే కృష్ణుడ్, చైనాను మంచి దోవకు మరల్చగలరా?" అని విలేఖరి ప్రశ్నించాడు.

"కొంతమటుకు కృష్ణుడ్ పలుకుబడి చైనాపైన ప చేస్తుంది. కాని అయన తన పలుకుబడి వినియోగించాలనుకోకపోవచ్చు" అని శ్రీ నెహ్రూ జవాబు చెప్పారు.

ప్రశ్న: ఐక్యరాజ్యసమితిలో చైనాను చేర్చుకోవాలని ఇంకా మీరు అనుకొంటున్నారా?

జవాబు: చైనాకు విధిగా సమితిలో ప్రవేశమివ్వాలి. ప్రపంచం యావత్తూ నిరాయుధమైనపుడు. పాయుధమైన చైనాను సమితిలో చేర్చకుండా బయట ఉంచడంలో అర్థంలేదు.

ప్రశ్న: అయితే ఫార్మోజా మీ మిత్రే?

జవాబు: చైనాకే మేం గుర్తిస్తాం. ఫార్మోజా అమెరికా పరుస్య

ప్రశ్న: ఇప్పుడు భారతదేశంలో, అమెరికా అంటే సద్భావం పెంపొందడానికి కారణం అధ్యక్షుని యాత్రేనా?

జవాబు: అమెరికా అంటే మాదేశములో ఎప్పుడూ ద్వేషంలేదు; కొంతమేరకే కొన్ని అమెరికన్ విధానాలు మాత్రమే మా దేశానికి నచ్చలేదు. ఇటీవల పరిణామాలు ఫలితంగా ఉభయ శాంతి పన్నిహితమైనాయి.

కాశ్మీర్ సమస్య పరిష్కారం

పశ్చిమజర్మనీ విదేశాంగ మంత్రి అభిప్రాయం

రావల్పిండి, ఫిబ్రవరి 17: కాశ్మీర్ సమస్య పరిష్కార బాధ్యత చాలా మటుకు కాశ్మీర్ ప్రజలపైనే ఉందని పశ్చిమజర్మనీ విదేశాంగమంత్రి డా. వాన్ బ్రెంటానో ఇవాళ పత్రికా విలేఖరుల ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

స్నేహభావంతో ఉభయపక్షాలు ఈ తగాదా తేల్చుకోవాలని తన మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు చెప్పారు.

అణ్వస్త్ర ప్రయోగాలపై పూర్తి నిషేధం

ప్రదేశ్ యువజన సమాఖ్య విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 15: అణ్వస్త్ర ప్రయోగాలను పూర్తిగా నిషేధించవలసినదిగానూ త్వరలో జరిగబోయే అగ్రరాజ్యాల సమావేశంలో అంగుకు తగు చర్యలు తీసుకోవలసినదిగానూ తీర్మానాలలో ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ఆధ్వర్యాన యువజనోత్సవాలు ఇక్కడ అయిదు రోజులు జరిగినవి. 16 జిల్లాలలోని 250 గ్రామాలనుంచి సుమారు 500 మంది ప్రతినిధులు వచ్చారు. ఈ అయిదు రోజులూ అటల పాటలూ, వైజ్ఞానిక ప్రదర్శనలూ జరిగినవి. 8 మంది యువ చిత్రకారులు పంపిన 110 చిత్రపటాలను ప్రదర్శించారు.

మహాసభకు శ్రీ తి పి ధర్మారావు అధ్యక్షత వహించారు. అధ్వానసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. కృష్ణ స్వాగతం చెప్పారు. గుంటూరులో స్టేడియమ్ నిర్మాణం విషయమై కృషి చేయవలసినదిగా యువకులకు విజ్ఞప్తి చేశారు.

విశాఖ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ శ్రీ కామిశెట్టి ఈశ్వరరావు ప్రారంభించారు. రాష్ట్రంలోని పెద్దపట్టణాలన్నింటిలో క్రీడారంగాలను నిర్మించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రానికీ, జిల్లాకీ విదేశాలలో కూడా పేరు ప్రఖ్యాతులు వచ్చేట్టు వ్యవహరించవలసినదిగా యువకులకు శ్రీ ధర్మారావు హితవు చెప్పారు. పెద్దల సలహాలను చిరకుతూహలతో విచారించి అక్రమ నాయకత్వాన్ని తొలగించి, సక్రమ నాయకత్వం నిర్మించుకోవలసినదిగా సూచించారు.

నిన్నటి సభను అఖిల భారత యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ శారదా మిశ్రా ప్రారంభించారు. రాజకీయాలతో నిమిత్తం లేకుండా పారిశ్రామిక వైజ్ఞానికాభివృద్ధికి యువకులంతా సమైక్యంగా కృషిచేయడానికి దోహదపడే పంథాగా యువజనసమాఖ్య రూపొందాలన్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కృషిని ప్రశంసించారు.

పట్ట భిసీతారామయ్య, జి. సి. నమరప్ప, డి. వి. సుబ్బారావు, హెచ్. ఎమ్. రెడ్డిగారల మృతికి సంతాపం ప్రకటించారు సభలో.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య కార్యకలాపాలను వివరించే నివేదికను ప్రధాన కార్యదర్శి శ్రీ వాళిరెడ్డి సత్యనారాయణ చదివారు. సమాఖ్యకు అనుబంధసంఘాలు పది జిల్లాల్లో వున్నవి. మొత్తం దాదాపు 60 వేలమంది సభ్యులున్నారని వివరించి భవిష్యత్ కార్యక్రమం సూచించారు.

శ్రీయుతులు జి. వి. నారాయణరావు, ఎస్. కొంతారావు, కలుగరాయ చంద్రారెడ్డి గారలు సభ్యులుగా ఎన్నికైన కార్యవర్గం ఆధ్వర్యాన ఈ సభలు జరిగినవి. 45 మంది ప్రతినిధులు చర్చలలో పాల్గొన్నారు.

ఈ యువజన సత్సంగాలలో శ్రీ కామిశెట్టి ఈశ్వరరావుగారి బహుమతులు లభించిన ప్రదర్శనం. శ్రీ ఎస్. వేణుగోపాల్ గారి ఏకపాత్రాభినయం ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థినులచే 'బతుకమ్మ' నృత్యం జరిగినవి. మాచిశెట్టి దళంవారి 'జముకుల' కథ. శ్రీమతి జానకి, శ్రీయుతులు యూనుపల్లి సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, పి. బి. శ్రీనివాస్ గారల లలితసంగీతం, జాజర్ దళంవారి బుర్రకథ, కోనూరి పున్నయ్య భాగవతార్ గారిచే హరికథ, భారతి కళాకారుల కూచిపూడి నృత్యం, నాట్యాచార్య శ్రీ కోడూరి నరసింహారావుగారి నృత్య ప్రదర్శనం జరిగినవి. మద్రాసు ఇండియన్ బాలే కంపెనీ వారి నృత్య ప్రదర్శనలు జరిగినవి. శ్రీ బి. గోపాలం పార్టీవారి గీతం, శ్రీ వేణుగోపాల్ రావు నృత్యప్రదర్శకత్వం వహించారు. రఘువరెడ్డి సుద్దులు. శ్రీ రమణారెడ్డిగారి నాటక చేరి జరిగినవి.

భారత చైనా వివాదం స్నేహపూర్వకంగా పరిష్కారం కావాలని ఒక తీర్మానంలో అభిలషించారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో యువజన కార్యక్రమాలకు ఎక్కువ డబ్బు కేటాయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రప్రభుత్వాలు యువజన సమాఖ్యలకు రాష్ట్రీయయువజన సంఘములలో ప్రాతినిధ్యం యివ్వాలని తీర్మానించారు.

ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైనారు: అధ్యక్షుడు: తిమ్మారెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు: శ్రీ ఎస్. కొంతారావు ప్రధాన కార్యదర్శి: వాపిరెడ్డి సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు: శ్రీయుతులు బి. జగన్నాథరావు, బి. మణ్యం గారలు, కోశాధికారి శ్రీ చిగురుపాటి వీరయ్య.

ఆటలలో, ప్రదర్శనలలో, రచనలలో గెలిచిన వారికి బహుమతులను పి. లీలావతి, శ్రీ చంద్రమౌళీశ్వరరావు పంచిపెట్టారు. (స్వ వి.)

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు నూతన కార్యవర్గం

కార్యదర్శిగా మంతెన వెంకట్రాజు

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నూతన అధ్యక్షులు శ్రీ యస్. నిజలింగప్ప ఈ క్రింది వారితో కార్యవర్గ నియామకాలు చేశారు. కార్యవర్గమును పంపించే అధికారమును అధ్యక్షునికి ఇస్తూ నిన్న సర్వసభ్య సమావేశం తీర్మానించిన సంగతి తెలిసిందే.

ఉపాధ్యక్షులు: శ్రీ యస్. పి. సంగన్నాయుడు, శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్

కార్యదర్శులు: శ్రీ వి. బి. రాజు, శ్రీ మంతెన వెంకట్రాజు, శ్రీ పెమ్మరాజు వెంకటరావు.

కోశాధికారి: శ్రీ మల్లి సుదర్శనం,

సభ్యులు: శ్రీయుతులు కోట్ల విజయభాస్కరరెడ్డి, రాజా పాగి సీతారామరాజు, కె. వి. రంగారెడ్డి, కె. జగన్నాథరెడ్డి, యం. తిరుపతిరావు, వి. కె. వాసుదేవ్, సి. హెచ్. విద్యాసాగర్ రావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, యస్. ఆర్. వెంకటేశం, కె. వెంకట్రామారావు (నల్గొండ), ప్రగడ కోటయ్య, అవం పంతీరెడ్డి, పి. వి. రాజేశ్వరరావు రంగారెడ్డి (నిజామాబాద్) పి. తిమ్మారెడ్డి, పి. పార్థసారథి, గోకా రామలింగం, పెండెకంటి వెంకటసుబ్బయ్య, బలగం వెంగళరావు, జె. చొక్కారావు, పందా నారాయణప్ప, సి. యస్. పరమేశ్వరరెడ్డి, జె. వి. నరసింగరావు, వి. కూర్మయ్య, పి. నరసింగరావు, శ్రీమతి శాంతాబాయి.

కొర్వార్, ఫిబ్రవరి 16: రాబిపంట ఉత్పత్తిలో మైసూరు రాష్ట్రంలోని కొర్వార్ జిల్లాకు కేంద్రప్రభుత్వం 10 వేల రూపాయలు బహుమతి ఇచ్చింది. క్రితం మూడు సంవత్సరాలకంటె 27.1% అధికంగా ఆ జిల్లాలో పండింపట.

ఆల్జీరియాకు న్యాయం నిర్ణయం హక్కు

ట్యునిస్, ఫిబ్రవరి 17: న్యాయం నిర్ణయహక్కును న్యాయంగా అమలు జరుగుపటంకల్గి, దేశంలో ఇప్పుడు జరుగుతున్న యుద్ధాన్ని తుదముట్టించవచ్చునని ఆల్జీరియా 'తాత్కాలిక ప్రభుత్వం' ప్రధాని ఫర్హాత్ అబ్బాస్ నేడిక్కడ పేర్కొన్నారు.

ఆల్జీరియాలో స్థిరపడిపోయిన యూరోపీయులను యదార్థమైన ఆల్జీరియన్ పౌరులుగా పరిగణించటానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ఇటీవలి యూరోపియన్ తిరుగుబాటు విఫలమైన తరువాత ఆల్జీరియా విప్లవవాద ప్రభుత్వం నిధానంపై ప్రప్రథమంగా ఒక ప్రకటన చేసిన శ్రీ అబ్బాస్ హామీయిచ్చారు.

తాము అంతర్జాతీయ నిర్మించే ఆల్జీరియా రిపబ్లిక్‌లో అందరికీ స్థానము, పని ఉంటుందని ఆల్జీరియా యూరోపియన్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని వివరించారు.

లక్ష్మీ భవన్ అనెక్స్
శ్రేష్ఠమైన శాకాహార భోజన, విశ్రాంతి భవనము
6642, రాష్ట్రపతిరోడ్.
సికింద్రాబాద్
ఫోన్: 74202. Saba

ప్లాజా....మద్రాస్
21-2-60 ఆదివారం ఉ॥ 10 గంటలకు
మంచిమనసులు
మంచిరోజులు (తెలుగు)
ఎస్. టి. రామారావు, రాజమల్లోచన, రేలంగి, సూర్యకాంతం తదితరులు.

జెనీత్
బ్లేడ్ డైరెక్టరు భారతదేశములోకెల్ల ఉత్తమమైనవి!

జెనీత్ బ్లేడులు
శత్రు పరిశ్రమకే తనకరంమన చేయు అత్యంత విశ్వసనీయమైన స్టీలుతో తయారుచేయబడుతున్నాయి.
అత్యంత అధునాతనమైన పెనిక్స్ మీద తయారుచేయబడుతున్నాయి. మరియు అవి తయారుచేసే ప్రతి దశలోనూ నాణ్యతపరమైన అగ్రశ్రేణిగా పరిశీలించబడుతున్నాయి.
పెదుగు పోకుండా ఉండేలా వీలవు లక్ష్యరంగు చేయబడుతున్నాయి.

జెనీత్ బ్లేడులు
భారతదేశములో తయారుచేయబడుతూ, ది హింద్ రేజర్ అండ్ బ్లేడ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-18
మార్ కస్టిబ్యూటర్లు:
జెఫ్రీ మనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్.



మీ బిడ్డ యీవిధంగా వుంటే
మేనర్స్ గ్రైప్ మిక్శ్చర్
యిచ్చి



తల్లి తండ్రులకు సూచన:
మేనర్స్ గ్రైప్ మిక్శ్చర్ బారతదేశపు పిల్లల తత్వమునకు వశపడు పద్ధతిలో తయారు చేయబడినది. ఇట్లు తయారు కాబడిన మేనర్స్ గ్రైప్ మిక్శ్చర్ ప్రత్యేకమైన రంగు కలిగివుంటుంది.

దానికి బదులుగా వచ్చే చిరునవ్వు చూచి ఆనందించండి.

జెఫ్రీ మనర్స్ అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ వారి మేనర్స్ బ్రాండ్ తయారు చేయబడినది

GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

అందమునకు
ఆరోగ్యమునకు
వసంత్ సబ్బులు

వసంత్ సోప్ వర్క్స్ లిమిటెడ్,
వసంత్ నగర్ & మదరాసు.

తినడానికి భయమా?
హ్యాలెట్స్
మిక్శ్చర్
భోజనం తరువాత కల్గే కడుపు నొప్పికి సుస్థిరముగా నివారణ కలుగును.
పి. జె. హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్
86/A పదువిదుపు నాయక్ స్ట్రీటు, మద్రాసు-3



సర్వీసులో శ్రేష్ఠమైనదిగ నిరూపింపబడినది

సిల్వర్
ఎక్సైడ్

క్లోగాడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు సెల్సు ప్రధాన ఏజెంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా
ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు-2.
బ్రాంచీలు: కోయంబత్తూరు, బెంగుళూరు, సికింద్రాబాద్.

బ్రిటిష్‌వారు,
భారతీయులు కలిసి,
సంయుక్తంగా కృషిచేసి
అతి విస్తృతమైన
ఉక్కు కర్మాగారాన్ని
దుర్గాపూర్‌లో
నిర్మిస్తున్నారు

దుర్గాపూర్‌లో ఇప్పుడు కనుపించే ఈ దృశ్యం ఇండో - బ్రిటిష్ పరస్పర సహకారానికి నిదర్శనం—భారతీయ, బ్రిటిష్ సాంకేతిక నిపుణులు సమస్యలను చర్చించుకుంటూ సహకారంతో ఇండియాలో అత్యాధునాతనమైన ఉక్కు నగరంలో పదిలక్షల టన్నుల ఉక్కు నుత్పత్తిచేసే పెద్ద కర్మాగారాన్ని నిర్మిస్తున్నారు.

దుర్గాపూర్ కర్మాగారం నిర్మాణం బాధ్యత పూర్తిగా ఇస్కాన్‌కు అప్పగించబడింది. బ్రిటన్‌లోని ప్రముఖ ఇంజనీరింగ్, ఎలెక్ట్రికల్ కంపెనీలు కలిసి, ప్రారంభం నుంచి భారతీయ సాంకేతిక నిపుణుల, కార్మికుల సహకారంతో ఈ కర్మాగారం నిర్మాణానికి కృషిచేస్తున్నవి.

ఇస్కాన్

ఇండియా స్టీల్‌వర్క్స్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

దేవీ యునైటెడ్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్. హార్ వైల్సన్ & కంపెనీ లిమిటెడ్. సైమన్-కార్వ్స్ లిమిటెడ్. ది వెస్ట్ స్మిత్ ఓవన్ ఇంజనీరింగ్ కార్పొ. లిమిటెడ్. ది సిమెంటేషన్ కంపెనీ లిమిటెడ్. బ్రిటిష్ థామ్సన్-హ్యూస్టన్ కంపెనీ లిమిటెడ్. ది ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్. ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్. పెట్రోపాలింగ్-ఎక్కర్స్ ఎలెక్ట్రికల్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్. వర్ విలియం ఆర్మర్ & కంపెనీ లిమిటెడ్. క్లిక్‌లాండ్ బ్రిడ్జి & ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్. డార్మన్ లాంగ్ (బ్రిడ్జి & ఇంజనీరింగ్) లిమిటెడ్. జోసెఫ్ పార్క్స్ & సన్ లిమిటెడ్. ఇస్కాన్ కేబుల్ గ్రూప్ (సైమన్స్ ఎడిసన్ కాన్ లిడ్. పిరెల్లి జనరల్ కేబుల్ వర్క్స్ లిడ్.)

భారతదేశంలో పనిచేస్తున్న బ్రిటిష్ కంపెనీలు

గంటల పంచాంగం

వికారినామ సం॥ మాఘ బ॥ అష్టమి 1961 సం॥ ఫిబ్రవరి 20 శనివారం
క॥ అష్టమి 18-16 అనూ 21-35
వర్జ్యం రా 2-49 ల 4-18 కు.
బ॥ నవమి ఫిబ్రవరి 21 ఆదివారం
ఆ నవమి 18-59 వ్యేష్ట 19-58
వర్జ్యం రా 3-28 ల 4-52 కు.

ఆంధ్రపత్రిక

ఉపలబ్ధమవి మాసపంచిక
వరవరి యత్రిమము శత మవంజుల కగు దా
నాయతుల నవి పీయబడినవి
కలాయతులను పరమదర్శనవచనుల కెల్లన
(మహాభారతము)

వికారినామ సం॥ మాఘ బ॥ అష్టమి
శనివారం

నిజలింగప్పసంఘం సూచనలు

సహకార వ్యవసాయం పద్ధతును, సమిష్టి వ్యవసాయం పద్ధతును దేశంలో ప్రవేశపెట్టి ఉద్దేశంతో ప్రభుత్వం శ్రీ నిజలింగప్ప అధ్యక్షులుగా ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం సిఫార్సులు ఈ మధ్యనే ప్రకటితం అయినవి. అయితే ఇందులో ఎన్ని సిఫార్సులను ప్రభుత్వం ఆమోదిస్తుందో, ఎన్నిటిని ఆమోదించాదో ఇప్పుడు చెప్పడం కష్టమే అయినా, ఈ సంఘం చేసిన "ఆదర్శ పథకాల" సూచనను మాత్రం అమలు జరపడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపుగా సిద్ధం అవుతున్నవి.

ఈ ఆదర్శ పథకాలను ప్రభుత్వం తన సొంతభూముల్లో అమలుపరుచుకుంటే కాదనే వారు ఎవరూ వుండరు. కాని జిల్లాకు ఒక పథకం చొప్పున అమలు జరపడానికి దగ్గ రైతులను మభ్యపెట్టి అందులో ఇరికించడానికి మాత్రమే ప్రభుత్వం అన్ని రకాల సహాయాలు చేస్తున్నది. తిక్కనసారిపట్ల తెగినంత కనికరం చూపించడంలేదు. ఇది ఇట్లావుండగా ఈ సహకార పద్ధతివల్ల చేతి పరిశ్రమ స్థితి గతులు ఎంతమాత్రం బాగుపడి లేదు సరిగదా కొత్త తగాదాలు, కొత్తకష్టాలు వచ్చిపడుతున్నవి. ఇప్పుడు వ్యవసాయరంగంలో కూడా ఇదే పద్ధతి అనుసరిస్తే ఇన్నికష్టాలు, ఇన్ని సమస్యలు ఏర్పడివని ఎక్కడ వున్నదో?

అదీగాక, ఈ సహకార సంఘాలలో చేరే రైతాంగపు చెల్లాభం ఏమిటి? సహకార సంఘానికి పని చేసినందుకు కూలీ ఇస్తారు సరాసరి పంట ఇస్తారు. అది యే సందర్భములోను, బయట ఇచ్చే దానిని మించివుండదు. ఆ పంట కాలుదారి శాసనం చెప్పినదాని కంటే అధికం కాదు. ఇందువల్ల రైతు కూలీగా మారిపోతాడు తప్ప లాభం ఏమిటి? అంతేగాక, ఒకింగులు, ఎన్నికలు, లెక్కలు, తగాదాలు మొదలైన జంఝాటం చాలావచ్చి రైతు నెత్తిన పడుతుంది. రైతు రైతుగాక రాజకీయవేత్త అయిపోవడం తప్ప ఇందులో ఇంకోలాభం లేదు.

ప్రభుత్వం పరిశ్రమల విషయంలో ఒక విధానాన్ని, వ్యవసాయ విషయంలో ఇంకో విధానాన్ని అనుసరించి లాభంలేదు. అసలు ఈ విధానంలోగాక భూమి సమస్యను సంబంధించిన ఆలోచనలలో కూడా ఒకరకమైన వైరుధ్యం గోచరిస్తున్నది. క్షేత్రసమీకరణం జరగాలన్నది ఒక విధానం; హిందూధర్మంలో చేసిన మార్పుల ప్రకారం క్షేత్ర విభాగం జరగాలన్నది మరొక విధానం. ఈ విధానం ఏటికి ఒకటి, కోటికి ఒకటిగా అన్యాయంగా తయారైంది ఈ అవ్యవస్థలో సహకార సేద్యం గోరుచుట్టు మీద రోకటిపోటుగా మారినదే పరిణమిస్తుంది.

ఏవిధంగా ఆలోచించినా సహకార సేద్యం రైతుకు క్షేమకరమైనదిగా కన్పించదు. అసలు ఈ ఆలోచనలోనే అర్థమేమిటో బోధపడదు. రెండు గుర్రాలు స్వారీగా ప్రయాణం పోగించదలచుకుంటే ప్రమాదం తప్పదు. రైతును బాగుచేయాలంటే ఎన్నో ఇతరమార్గాలు వున్నవి. ఈ సహకార పద్ధతిని అక్కడక్కడ ప్రయోగించి పరీక్ష చేయవచ్చు. కాని, కామధేనువు వంటి స్వాతంత్ర్య వ్యవసాయం పాడుగుకోసి కారె నెత్తురు చూసి పాలు అనే భ్రమలో పడడం ఎవ్వరికీ క్షేమంకాదు.

భిలాయ్‌లో తపాకి కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

పద్దని, దాదాపు అయిదు వేలదాకా చేరిన ఆ కొర్మికులను పలకపడకోరారు. కాని జవం ఈ పలకను పెడచెవిని పెట్టి వినని రష్యా మీద అడ్డంకులు పెట్టటం పారంభించారు.

ఈ పరిస్థితినిగురించి జనరల్ మేనేజరు, రాయపూర్ కలెక్టరుకు తెలియజేయగా, అక్కడి పోలీసుతరం కంటాకువచ్చి దీనిపై కలుసుకొని, ఈ కార్మికుల విషయంలో ఒక పరిష్కారం సాధించాలనికి యత్నిస్తానని చెప్పి, కార్మికులు ప్రశాంతంగా ఉండాలని కోరారు. దీనిపై పరిస్థితి కొంత సద్దుమణిగింది.

18 వ తేదీ ఉదయం కార్మికులు చాలాభాగం పనిలో చేరటానికి వెళ్లారు అయితే ఎనిమిదన్నర రకల్ల పమ్మెదారులు వచ్చి, వాగ్గూడా పమ్మెలో చేరటానికి చేయబడినవంతా చేశారు 11 గంటలకు పరిస్థితి తిరిగిపోవడం మొదలైంది. ఉద్యోగులు ఎంతచెప్పినా పమ్మెదారులు బయటికి పోవటానికే నిశ్చయించారు.

సుమారు 11.30 ఆ ప్రాంతాల ఒక గుంపు త్రి సుకుంటూవచ్చి కిష్టిత్వ్వ యంత్రాలపై దాడి చేశారు. పయివుపట్టలాంటి ఈ యంత్రాలను గనక ధ్వంసం చేయటమే జరిగితే ప్రాజెక్టు మొత్తానికే మొప్పం సంభవించి ఉండేది. ఇంతలో సహాయ పోలీసు సూపరింటెండెంట్ జక్కుమార్ పరిస్థితిని అదుపులోకి తెచ్చి గుంపును చెదరగొట్టటానికి కాయిస్తులా యత్నించారు. జవం పనిమీద అన్నారు. ఇప్పటికీ పోలీసు ఉద్యోగివార్లతో పాటు కాల్పులు అయినవి సాధ్యపడ్డాయి

యథాప్రకారం పని

లోక్ సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19 కార్మికతగాదాలు లాంటి, ఫిబ్రవరి 17 సాయంత్రం భిలాయ్ ఉక్కు కర్మాగారం తాలూకు కొన్ని అంశాలు యంత్రశాలల పద్ధ రెండు భారీకొలిమి పద్ద నిలిచి పోయిన పని నిన్న సాయంత్రం మళ్ళీ యథాప్రకారంగా ప్రారంభిమైందని కొత్త సంఘటనలు జరిగినట్లు మళ్ళీ వార్తలు ఎవి రాలేదని, ఉక్కుశాఖకు ఇంచార్జి శాఖామంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ నేడు లోక్ సభలో చెప్పారు.

ఆ ఉక్కుపట్టణంలో శాంతిభద్రతలకు ఎటువంటి భంగమూ కలుగలేదు. ఈ విషయంలో ఉన్నట్లు కొందరు ప్రతిపక్ష సభ్యులు అన్నట్లు విరామతీర్మానం పై మాట్లాడుతూ సర్దార్ స్వరణ్ సింగ్ చెప్పడమైనది. ఈ తీర్మానాన్ని సభాపతి త్రోసివేశారు.

ఆ పనిగా కోరుతున్నప్పటికీ కర్మాగారం అధికారులు తగినన్ని రక్షణ సర్వ సు కల్పించలేదనీ, దానివల్లనే ఇదంతా ప్రమాదాలు పరిణమించాయనీ, వాటిలో కొందరు కార్మికులు మరణించటం కూడా జరిగిందనీ ఈవిరామ తీర్మానాన్ని తెచ్చినవారు ఆరోపించారు. కార్మికులతో రాజీబారాలు జరుగుతూ వారి ఇబ్బందులను గురించి వ్యవహరించవలసిన కొన్ని శాఖాపరమైన ఒక యంత్రాంగాన్ని నియమించాలని వారిలో ఒకరు సూచించారు.

కర్మాగారానికి కొంత నష్టం సంభవించి ఉత్పత్తి కొంతవరకు దెబ్బతిన్నట్లు ప్రతిక్షాలవారు చెప్పినట్లు సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

అన్యాయంగా తయారైంది ఈ అవ్యవస్థలో సహకార సేద్యం గోరుచుట్టు మీద రోకటిపోటుగా మారినదే పరిణమిస్తుంది.

ఏవిధంగా ఆలోచించినా సహకార సేద్యం రైతుకు క్షేమకరమైనదిగా కన్పించదు. అసలు ఈ ఆలోచనలోనే అర్థమేమిటో బోధపడదు. రెండు గుర్రాలు స్వారీగా ప్రయాణం పోగించదలచుకుంటే ప్రమాదం తప్పదు. రైతును బాగుచేయాలంటే ఎన్నో ఇతరమార్గాలు వున్నవి. ఈ సహకార పద్ధతిని అక్కడక్కడ ప్రయోగించి పరీక్ష చేయవచ్చు. కాని, కామధేనువు వంటి స్వాతంత్ర్య వ్యవసాయం పాడుగుకోసి కారె నెత్తురు చూసి పాలు అనే భ్రమలో పడడం ఎవ్వరికీ క్షేమంకాదు.

"నివేశనస్థలాలను ప్రభుత్వాలే కొనాలి"

ధరలు అదుపులో ఉంచడానికి ముఖ్యమంత్రులకు ప్రధాని సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: నగరాలలో నివేశనస్థలాల ధరలు అదుపులో ఉంచేందుకు రాష్ట్రప్రభుత్వాలు గాని, నగరపాలక సంఘాలుగాని వీలైనంతగా ఎక్కువ భూమిని కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, రాష్ట్రాల ముఖ్య మంత్రులకు వ్రాసిన ఈ తీరులో సూచించారు.

భవనాల నిర్మాణంకోసం చేసే ఖర్చులను తగ్గించటానికి ఆవశ్యకమైనచో కూడా ప్రధాన మంత్రి పరిశీలించాలని ఈ సమయాన్ని గూర్చి శ్రీ నెహ్రూ ఇటీవలే అనేకమంది ముఖ్య మంత్రులకు వ్రాశారు.

కటడాల కయ్యే ఖర్చును తగ్గించి సంగుల్ల సందర్భ ప్రణాళిక అమలుకు కలిగే ప్రయోజనాన్ని వివరిస్తూ, వివిధ ప్రదేశాలలో నివేశనస్థలాలను నిర్ణయించేందుకు శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షతన ప్రణాళికా సంఘం నియమించిన బృందం చేసిన సిఫారసులను ప్రధాన మంత్రి తన లేఖలో ఉటంకించారు.

ఈ లేఖ నకలును పెద్ద రాష్ట్రాలన్నిటికీ ముందు ఉంచారు.

ఈ లేఖలో ప్రధాన మంత్రి లోగడ తాము పబ్లిక్ వర్క్సు సెక్రటరీలతో చేసిన నిశిత విమర్శను ప్రస్తావించి, వ్యక్తులను కాక, వారు అనుసరించే పురోగతిని ప్రమాణాలను, డిజైన్లను దృష్టిలో ఉంచుకొని విమర్శ చేశామని పేర్కొన్నారు.

నిర్మాణాల నిలువలను నిర్ణయించేందుకు ఏర్పరచిన బృందం చేసిన సిఫారసులను ముఖ్యంగా దృష్టికి తీసుకుని, పొదుపు చేయడానికి సాధ్యమైనంత తగ్గించటమే గాక దాన్ని మరింత చౌకగా ఉంచుకొని విమర్శ చేశారని వివరించారు.

నిర్మాణాల నిలువలను నిర్ణయించేందుకు ఏర్పరచిన బృందం చేసిన సిఫారసులను ముఖ్యంగా దృష్టికి తీసుకుని, పొదుపు చేయడానికి సాధ్యమైనంత తగ్గించటమే గాక దాన్ని మరింత చౌకగా ఉంచుకొని విమర్శ చేశారని వివరించారు.

"నిర్మాణ పద్ధతులను కొలమానంగా మార్చుకోవలసి వచ్చినందుకు పొదుపు చేయటం సాధ్యం అవుతుంది." అని బృందం అభిప్రాయపడింది. ఈ బృందం అగు ప్రాజెక్టులను పరిశీలించి దాదాపు 4 కోట్లు ఖర్చు తగ్గించగలిగింది 19 వలలక్షల్లు ఉక్కు మిగుల్చగలిగింది. భవ్యం నిలువచేసే గిడ్డంగులను, పెక్కు అంతస్తులు ఉండే భవనాలను ఫ్యాక్టరీ భవనాలను, మురికి వాడల నిర్మూలన పథకాలను, మంచినీటి పథకాలను, మురుగు పారుదల పథకాలను, పంటలనలను కూడా పరిశీలించింది.

ఈ బృందం ఇంతవరకు, కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖను, రైల్వేల ఇంజనీరింగ్ సిబ్బందిని, బొంబాయి, బంగాల్ రాష్ట్రాల పబ్లిక్ వర్క్సు శాఖలను పరిశీలించింది. మద్రాసు, మైసూరు, పంజాబ్ వంటి రాష్ట్రాలలో కూడా పరిశీలన జరుగుతుంది.

'ప్రాజెక్టులకయ్యే మొత్తం ఖర్చులలో నిర్మాణాల ఖర్చులు ఎనిమిదో తేలో ఉండాలి? అనే ప్రధాన సమస్య ప్రాముఖ్యాన్ని అధికారులు అవగాహన చేసుకోలేదు. ఈ విషయంలో డిజైనే పట్టగాని, నిర్మాణాల ఖర్చులను తగ్గించటం పట్టగాని విశేష శ్రద్ధ చూపటంలేదు. విదేశీ పద్ధతులకు భారతీయ పరిస్థితులతో సంపూర్ణంగా సరిపడేటం లేదంగువల్ల వారిమీద ఆధారపడి ప్రయోజనం లేదని ఋజువు అయింది. అన్ని నిర్మాణాలను నిర్వేగామంగా ఇకనీ చేయడానికి ప్రభుత్వ శాఖలతో నిమిత్తంలేని ఒక సంస్థను యేర్పాటు చేయాలని బృందం సూచించింది. ప్రభుత్వ శాఖలలోని నిపుణులు కేవలం విషయగతి మేరకు అభిప్రాయాలను వెల్లడించే అవకాశం ఉండకూడదు" అని ప్రధాని వివరించారు.

ధాన్యం నిల్వచేయడానికి ఇంతవరకు నిర్మిస్తున్న గిడ్డంగులకు బదులుగా, ఉక్కు పట్టాలతో కప్పులు ఏర్పాటు చేసి గిడ్డంగులు నిర్మిస్తే, రోడ్ కేటాయిస్తే ఉక్కు ఆదా అవుతుందనీ, రు. 1 కోటి 80 లక్షలు కలసి వస్తుందనీ బృందం సూచించింది. ఈ సూచనను అహార, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖలు సమర్థించాయి.

పెక్కు అంతస్తుల భవనాలలో గల స్థలం పక్కా మంగా వినియోగపడటం లేదు. అంతేగాక వీటినిర్మాణంలో కూడా అనవసరమైన ఖర్చులు అవుతున్నాయి. ఈ బృందం చేసిన సిఫారసులను అమలు జరిపినట్లయితే ఈ ఖర్చులను సూటికి 10 నుంచి 15 వంగుల వరకు తగ్గించవచ్చు.

ఫ్యాక్టరీ నిర్మాణాలలో అధునిక పద్ధతులను ప్రవేశపెట్టాలని బృందం సూచించింది. పారిశ్రామిక నగరాల నిర్మాణంలో ఉక్కు వాడకాన్ని తగ్గించడానికి, పొదుపు చేయడానికి ఎంతో అవకాశం ఉన్నది. భోపాల్ వద్ద రిందుస్థాన్ పరికరాల తయారీకి సంస్థను ఫ్యాక్టరీకోసం అందవలసిన ఉక్కు ఎక్కువ అవుతుందనీ, దీనిలో కొన్ని టన్నులు తగ్గించవచ్చుననీ బృందం కనుగొన్నది. మొత్తం రు 4 కోట్లు ఖర్చుకాగలదని అందవలసిన ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈవిధంగా రు 80 నుంచి 90 లక్షలు వరకు ఖర్చు తగ్గే అవకాశం కలిగింది నంగా ఎక్కువుల ఫ్యాక్టరీలో ఈ బృందం సూచించిన మార్పులను ప్రవేశపెట్టితే రు 11 లక్షలు కలిసి వస్తుంది. రుక్కెలా ఎక్కువుల ప్రాజెక్టుకు, గురుపూర్ వద్ద కల్లి అద్దాల ఫ్యాక్టరీ పనికొన్ని కూడా ఈ బృందం పరిశీలిస్తోంది.

ఎస్టేట్లు రద్దు చట్టం సవరణ బిలుకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఇవాళ కొన్ని స్వల్ప సవరణలతో ముద్రాసు ఎస్టేట్సు రద్దు, రైతువారీగా మార్పు చట్టం బిల్లును ఆమోదించారు.

ఈ బిలుద్వారా పూర్వపు జమీందారీ భూములనుండి కిటికీలకు కల్పించినంగాను అభివృద్ధిపన్ను వసూలు చేసే అధికారం ప్రభుత్వానికి లభిస్తున్నది. కిటికీలకు నిర్మాణ వ్యయమునుబట్టి ఈ పన్ను ప్రమాణమును నిర్ణయిస్తారు.

ఇంతేగాక భూస్వాములకు ఇంతవరకు చెలించిన అడ్వాన్సు పరిహారమునకు తోడుగా కొంత పరిహారమును బాండులరూపంలో చెల్లించుటకుకూడ ఈ బిల్లులో అధికారం కల్పించారు. పాక్షికం చేసుకున్న జమీందారీలకు పట్టా పటేల్ పెంటు పూర్తిఅయినతరువాత చెలించ కలిగిన మొత్తమునుండి చెలించుటను వర్తింపజేస్తారు.

కౌజులవారీపర్యలో ఇరిగేషన్ పెస్సు సమయము సవరించకుండా నీటిపన్ను నిర్మాణ వ్యయమునుపట్టి పన్ను వేయటం క్రమంగాదని ప్రతిపక్షం వారుకుడు శ్రీ సుందరయ్య ఆక్షేపణ తెలిపారు. ఇరిగేషన్ పెస్సు పరుగు సవరించి నీటిపన్నులద్వారా రైతులకు కలిగిన ప్రయోజనాన్నిబట్టి పన్ను విధించవలసివుంది.

ఇరిగేషన్ పెస్సు నిబంధనలో నిర్మాణం ఖర్చు రైతులకు చేకూరేలాభం దృష్టిలో ఉంచుకొని పన్ను ప్రమాణం నిర్ణయించాలని వుందని, రైతులకు చేకూరే లాభమును బట్టికూడా పన్ను ప్రమాణం నిర్ణయించుటకు వీలుగా కౌజులు మార్చాలని సభాపతి ప్రభుత్వానికి సూచించారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి మాటనను అంగీకరించి అవిధంగా కౌజులు మార్చారు. అప్పుడు సభవారు ఆమోదించారు.

అదేక్లాజులకు శ్రీ వాలిలాల గోపాలకృష్ణయ్య తెచ్చిన సవరణను సభవారు 64-21 ఓట్లతో నిరాకరించారు. నిటి పన్నుకింద ల భించాందటం ప్రారంభించిన తరువాతి మూడు సంవత్సరాల అవధి తరువాతనుంచి అదనపు పన్ను విధింపు జరగాలని శ్రీ వాలిలాల సవరణ సారాంశముగా వుంది.

కౌజులకు ఒక మరతును చేర్చి గోదావరి శ్రీ పిల్లిమర్రి వంగయ్యేశ్వర్లు ప్రతిపాదించిన సవరణనుకూడా సభవారు 40-19 ఓట్లతో నిరాకరించారు మిగిలిన సవరణలన్నిటినీ నిరాకరించి సభవారు అన్ని కౌజులను, మొత్తము బిల్లును ఆమోదించారు.

మాస్కో, ఫిబ్రవరి 18: సోవియట్ యూనియన్‌లో ఫ్రాన్సు అణ్వస్త్రపు పాటన పరీక్షను జపానుకు నిరసన తెలుపుతూ 22 మంది ప్రముఖ సోవియెట్ శాస్త్రజ్ఞులు, రచయితలు ఒక ప్రకటన తయారు చేశారు. వీరిలో సోవియెట్ విజ్ఞాన శాస్త్రపరిషత్తు అధ్యక్షుడు శ్రీ అలెగ్జాండర్ నెస్మెయనోవ్, రచయితలు సమాజాలు పృథ్వీంచే శ్రీ అండ్రీ టాల్‌స్టాయ్ కూడా కలరు.

రాజమండ్రి కళాశాల శతవార్షికోత్సవం

ప్రధాని నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: 'రాజమండ్రి కళాశాల దిననాటి వృద్ధి అయి, సౌభాగ్యవంతమై గతంలో వలెనే భవిష్యత్తులో కూడా ప్రజోపకరముగా వుండుగాక' అని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ శతవార్షికోత్సవము సందర్భమున పంపిన సందేశంలో అన్నారు.

బేతవోలు విద్యార్థి దారుణ హత్య

గుడివాడ, ఫిబ్రవరి 18: బేతవోలు హైస్కూలులో 5 వ ఫారం చదువుతున్న 16 ఏండ్ల బాలుడు కొల్లిరాంగోపాలరావు శవం నిన్న భూమిలోపల - బేతవోలు మధ్య ఒక గడ్డివాములో కనపించింది. 15 వ తేదీన పాఠశాలకు వెళ్లడానికి దారిలో ఎవరో ఇతని మెడకు గడ్డివాము లో కత్తిపెట్టినట్లు భావిస్తున్నారు.

పర్కిలి సబ్ ఇన్స్పెక్టరు శ్రీ ఇ రామచంద్రరావు దర్యాప్తు చేస్తున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 19 — ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పనితీరు అభివృద్ధిపన్ను విధించి వసూలు చేసే అధికారం ప్రభుత్వానికి లభిస్తున్నది. కిటికీలకు నిర్మాణ వ్యయమునుబట్టి ఈ పన్ను ప్రమాణమును నిర్ణయిస్తారు.

కాశ్మీర్‌కు మరొక సమితి సంఘం అవసరమట

పాక్ ఆక్రమిత కాశ్మీర్ అధ్యక్షుని వింత కోరిక

రావల్పిండి, ఫిబ్రవరి 18: కాశ్మీర్‌కు మరొక ఐక్యరాజ్య సమితి సంఘాన్ని నియమించాలని పాకిస్తాన్ ఆక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంత పు అధ్యక్షుడు శ్రీ కె. హెచ్. ఖుర్షీద్ వేడుకోరారు.

డాక్టర్ గ్రాహం నివేదిక దరిమిలాను జరిగిన ఘటనలనూ, భారతదేశం చేసిన పనులనూ ఎత్తిచూపుతూ తన కోరికను శ్రీ ఖుర్షీద్ తయారుచేశారు. ఈ జాబితాలో ఒక అంశం, భారతదేశం కాశ్మీరీ అంతర్జాతీయ-వివాదాలను కొనసాగలేకపోయిందనీ, అంతవల్ల వైపరీత్యాలు లడాఖ్‌లో అతిక్రమించి వచ్చారని, మిగతా - కాశ్మీరులో దమనకాండలు జరపటం, కాశ్మీరు సేనలను భారతీయ సేనలతో కలిపివేయటం, భారత సుప్రీంకోర్టు, ఎన్నికలకమీషన్ అధికారాలను కాశ్మీర్‌కు వర్తింపచేయటం, భారతీయ సేవలకు కాశ్మీర్‌లో పర్మనెంటు బాధ్యతలు అప్పగించటం అనేవి ఉన్నవి.

ఇలా అంటూ తన్ని జరుగుతుంటే ఐక్యరాజ్యసమితి నిష్క్రియాత్మకంగా వుండటాన్ని తాము ఆశ్చర్యపడుతున్నట్లు కూడా తాము ఆశిస్తున్నట్లు కూడా అన్నారు.

సమితి ఈ కోరికను నిరాకరించినట్లయితే దానికు దాని పరిశీలనకు నిర్ణయించి, ఇతర సంస్థలు ఇతర ప్రభుత్వాలు ఈ విషయంలో తమకు సహాయపడగలవని ఆశిస్తున్నట్లు కూడా తాము ఆశిస్తున్నట్లు కూడా అన్నారు.

సమితి ఈ కోరికను నిరాకరించినట్లయితే దానికు దాని పరిశీలనకు నిర్ణయించి, ఇతర సంస్థలు ఇతర ప్రభుత్వాలు ఈ విషయంలో తమకు సహాయపడగలవని ఆశిస్తున్నట్లు కూడా తాము ఆశిస్తున్నట్లు కూడా అన్నారు.

(1948 జూన్‌లో శ్రీ సులూం అబ్బాస్ ఖుర్షీద్ ఈ పరిహారదారాలే పుస్తకం ప్రాంతాలలో దరిమిలాను పంపిన పంగతి విదితమే.)

డాక్టర్ గ్రాహం నివేదిక దరిమిలాను జరిగిన ఘటనలూ, భారతదేశం చేసిన పనులనూ ఎత్తిచూపుతూ తన కోరికను శ్రీ ఖుర్షీద్ తయారుచేశారు. ఈ జాబితాలో ఒక అంశం, భారతదేశం కాశ్మీరీ అంతర్జాతీయ-వివాదాలను కొనసాగలేకపోయిందనీ, అంతవల్ల వైపరీత్యాలు లడాఖ్‌లో అతిక్రమించి వచ్చారని, మిగతా - కాశ్మీరులో దమనకాండలు జరపటం, కాశ్మీరు సేనలను భారతీయ సేనలతో కలిపివేయటం, భారత సుప్రీంకోర్టు, ఎన్నికల కమీషన్ అధికారాలను కాశ్మీర్‌కు వర్తింపచేయటం, భారతీయ సేవలకు కాశ్మీర్‌లో పర్మనెంటు బాధ్యతలు అప్పగించటం అనేవి ఉన్నవి.

ఇలా అంటూ తన్ని జరుగుతుంటే ఐక్యరాజ్యసమితి నిష్క్రియాత్మకంగా వుండటాన్ని తాము ఆశ్చర్యపడుతున్నట్లు కూడా తాము ఆశిస్తున్నట్లు కూడా అన్నారు.

సమితి ఈ కోరికను నిరాకరించినట్లయితే దానికు దాని పరిశీలనకు నిర్ణయించి, ఇతర సంస్థలు ఇతర ప్రభుత్వాలు ఈ విషయంలో తమకు సహాయపడగలవని ఆశిస్తున్నట్లు కూడా తాము ఆశిస్తున్నట్లు కూడా అన్నారు.

పాకిస్తాన్‌లో ప్రవేశపెట్టబడిన ప్రాంతీయ ప్రజాస్వామ్యాలనూ, భూస్వామ్యసంస్కరణలనూ తాము ప్రభుత్వంకూడా సమర్థించి నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

అ ఏ....ఇ ఏ....

ప్రకటనతో ప్రాపకం పంపాదించుకునే రోజులివి. ఆ దిగువలో అలాంటి ప్రకటనకు అమెరికా పెట్టింది పేరు. అంతేకాదు! కొత్తగా అలాగే భారత ప్రజలకు అతిపరిచితమైన పేరుగా చేసుకుంటోంది? 'మాయింగ్ గమ్' పేర్ల పాలుగు చిటుగులు నమిలింపజేసి కలిగారా?

అమెరికా వారు గనక పెగుతింటే పడుం పన్నుకుపుతుంనీ, వర్షాన్ని పెగుగుతుందనీ అసలు పెద్ద మనిషి హుందా వస్తుందని చెప్పకలిగారు. చెప్పడమే మిటి ఇంకొన్నాళ్ళకు అందరితోనూ పెగుగు తినిపించి, దేశదేశాలకూ గుక్కనిడబ్బీలలో ముప్పైయాడు కొగితలు చుట్టి కరు బొస్సులు ఎ అయిగిరూపాయలకో ఎగుమతి చేయగలరు.

అసలు అమెరికన్లలో ఒక గుణముందట. అదేమిటంటే ఏదో ఒక ప్రకటన చేస్తేగాని ఏదీ తాయిలాలలో చిందరట. 'లిటిల్ గోల్డ్ అమెరికా' అనే పత్రికలో గ్రంథంలో అన్నట్లు వారు ఎంతవారలో, ఏ పాలియం పుస్తుకోవాలో. ఏ వస్తువులు ఉపయోగించాలో తుదకు ఏ చిట్టికి వెళ్ళాలో, ఏ మోటారుద్గం అనుసరించాలో కూడా ప్రకటనలే తెలియ కెయ్యాలి. వారికి అలా అలవాటుకుపోయినట్లే!

తమ మాకు అన్నమాటకొదు. ఆదేశంలో ఒక్కొక్క దర్శిని గూర్చి ఆ దేశం ప్రకటనలు వెలువడుతుంటవి. మీగా వుని దగ్గ అలకు పరాపరి వెళ్ళాలంటే ఫలానా చక్కటి వెళ్ళండోనో, ఫలానా భర్తను ఉపన్యాసం ఎవనమనో ప్రకటించడం కిక్కడ అరుదు కాదు. పెగాడబ్బున్న వారు గనక, పెద్ద పెద్ద మనస్తత్త్వపు తలను ఉద్యోగానికి ఉంచుకొని వారి ద్వారా ఆ పేర కరకాల ప్రకటనలు ఎలా జరగాన్ని అక్కడంచాలో తెలిపి ప్రకటనలు తయారు చేయిస్తారు. ఎంత పెద్ద కంపెనీ అయితే అంతపెద్దగా ప్రకటనలు వేస్తారు.

ఒక ప్రకటనలు కొట్టాస్ చేసే ఎజంటు ఒక పాపకు పెళ్ళి తమ పత్రికకు ప్రకటన ఇమ్మన్నాడట. మా పాపు వందయేళ్ళుగా ఉంటూ ఉండనీ మాకు ప్రకటనేమటన్నాడు యజమాని. ఈలోగా ఆ పూరి ప్రక్క గుట్టమీద ఉన్న నర్సిలో కేమో కాలా అని గంటలు మోగడం జరంభమైంది ఆ నర్సి ఎప్పటిదన్నాడట ఆ ఎజంటు ఏ అయిగు నంటలో అగుపందుయేండ్ల క్రిందటిదే అన్నాడు యజమాని. మాకాలా దానికి ప్రకటన కొనటవి వచ్చింది. మీకు మా త్రం అక్కర లేదా అని ఎజంటు ఎలాగైతేనేం ప్రకటన సంపాదించాడు.

ఆదేశంగాలి అక్కడే ఆగలేదు. అన్ని దేశాల్లోనూ ఈ వాడు ప్రకటనలే. అన్నట్లే అనే. మన దేశంలోనూ వింత పేళ్ళవారి పిందర్భాలకి మోసలు ప్రకటనలకి ప్రకటనలు ఆరంభం కాలేదనిటి?

అయితే పెగుగు, అందులో గడ్డ పెగుగు, మీగడ పెగుగు ఎవరికిదా! మనం దానికేమో ఏ పెద్ద ప్రకటనా చేసుకోలేదు. ఇంకా మడిగట్టు కొన్న వారేమో రాత్రిలో పాలు వేసుకోవాలిగాని పెగుగు వేళ్ళో కూడ దన్నాడు. కాని చిక్కటిపాడి ఉన్న రోజుపల్లెలో గుంచి మీగడ పెగుగుఅన్నం, చింతకాయ పచ్చడి తిన్న వాడికే ప్రకటనాలేకు పేదు తిరాలు అరుచి జ్ఞానకముంటుంది.

ఏ మీ లేక పేద్దమన్న స్థానంగా పెళ్ళుకొని పెగుగుకు వారు పత్రికా నూర్పు ప్రారంభించారు చూశారా? ఎంతైనా అమెరికన్లమరి!

* * *

అక్కడ ప్రతిదానికీ ప్రకటనలైతే, మనకేకంలో ఏళ్ళతరబడి అలా దక్కా మొక్కా లేక పడివున్న తత్త్వాన్ని ప్రాచీన కలాఖండాలూ కళాకలయాలూ బహుపాపాన్ని. అని ఉన్నాయని తెలియనివారికి. ఇప్పుడప్పుడు వారికి కొన్ని గుర్తుగుర్తులిచ్చి ప్రకటనలు చేసి దేశయాత్రను ఆకర్షించడం ఆరంభిస్తున్నాము.

మ్యూజియంలో ఖైర్సాఅనేచోట ఒక అపూర్వమైన గరుడస్తంభం ధ్వజస్తంభం ఉన్నది మొన్న మొన్న ప్రభుత్వం కంటపడినది. దీని వయసు సుమారు రెండువేలా రెండు వందల సంవత్సరాలు. విష్ణువాహనమైన గరుడుని పేర ఈ స్తంభాన్ని నిలిపిన వైష్ణవతను చాటుకున్నాడు.

ఈ స్తంభం క్రీస్తుపూర్వం 150 ఏళ్ళ క్రిందటిదని చరిత్రకారులు చెప్పున్నారు.

ఇప్పుడు విదేశయాత్రికులను ఆకర్షించడంకోసం, ప్రకృతి సౌందర్య పరిశ్రమైన ఈ శాసనం, ఈ స్తంభం చుట్టూ వెయ్యి దీపరుపు టడగుల స్థలం వేరుపరిచి, చుట్టూ అందమైన ఉద్యానవనం నిర్మిస్తున్నారు.

బాగా ప్రకటనలూ అవీ చేస్తే ఇక్కడికి చాలమంది యాత్రికులు రావచ్చునేమో. అక్కడికు గ్రహించాలి మరి!

* * *

అయితే మనవారికి ఇలాటి విషయాలు అసలు తెలియవని చెప్పలేము సుమండీ. మన దేశంలో మనపు వట్టే. అక్షరాస్యులు సంఖ్య తక్కువగనుక, మన ప్రకటనల పద్ధతంతా ముఖతః జరిగేదే. అదే ప్రతి మనకు పెద్ద ఆసరా. పెరిగి దాటితే పెన్నదాటుతుందని ఎలిగిన మనవారేమో జనంలో ఒక వార్త పంపేవారు. అది చెవి వాలుకు నూలుకూ ప్రాకేది. ఇంకేమ మత్తెల్లో ఆమడదూరం గనుక, ఆ ఆమడ వాలుగు చెవులే అయినా కావచ్చును.

అందులో ఆరి తేరినవారుకూడ మన వారొక చెట్టు క్రింద ఒక చిన్న కడిగట్టి ఎవరికోకలో ఏదైనుడో ఏ బాలిలోనో ఈ న్నాను నన్ను తెచ్చి ప్రతిష్ఠ చెయ్యమని వల్లగా కోస్తాడు. వార్త పడకేసిన తిరిగ్వాత ప్రతిష్ఠ జరుగుతుంది. ఒకటిండ్రోత తిండాలు జరంపచ్చి పడతారు.

ఒక వైద్యుని వాస్తవాని మంచిదనో, ఒక స్వామి సంతోషాన ప్రాప్తికేకో మంత్రం చెప్పాడనో జనంలో వార్త పడకేసే,

బజారులో తయారుగా దొరుకు

EVANS

లైమ్స్ అండ్ గ్లిసరిన్

ఆరోగ్యకరమై అందరూ వాడతగిన హెయిర్ క్రీమ్

ఇవాన్స్ లైమ్స్ & గ్లిసరిన్‌కు మార్గదర్శకము వ్యాపార వివరాలు:
రాకా కార్పొరేషన్ ప్రైవేట్ లిమి.
138, మూర్ స్ట్రీట్, మద్రాసు 1

అన్ని ముఖ్యపట్టణములలోను స్టాకిస్టులు కావలెను.

అది ధీరజ్ ప్రెసిడెంట్



అందరికీ అనుకూలమైన పెన్!

పెద్దగా వ్రాసే గట్టి పాళీ

సన్నగా సరిచేయబడిన ఆకర్షణీయమైన గొట్టము

ఏమాత్రమూ ఏమర్చుడు

పరా అమితంగా భారత

వివిధరకములు మరియు రంగులలో దొరుకుచున్నది

సోల్ డిస్ట్రిబ్యూటర్స్
కిరన్ అండ్ కో.
బొంబాయి - కలకత్తా - మద్రాస
ఢిల్లీ - లాహోర్ - అహ్మదాబాద్
ప్రెసిడెంట్ పేరా వాడండి

సుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు దరిందరి లేనంత ఎక్కువైంది నేను నిరాశైన పని చేశాను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సు టీసా కోసం సరాసరి నా మండల వ్యాపారి వద్దకు వెళ్లితిని. ఈ రుచిగల పెప్సు బిళ్లలను నవ్వు రించుచుండగా, నా దగ్గు మాయమైంది.

అందరి శత్రువుకర అవిరుదు క్రిములను పెట్టాలంచేసి. ప్రస్తుతు చేసే గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్సును ఎప్పుడూ దగ్గి రుంచుకొంటున్నాను.

పెప్సు

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గు, రొమ్ము పట్టేయడం, గొంతు నొప్పులు, జలుబులకు. మండల వ్యాపారులందరి వద్దను దొరకును

సి. ఇ. పుల్‌పోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.,

పోర్ ఎజెంట్లు. దాదా & కంపెనీ. 86, సైదాపేట్ హై రోడ్, మద్రాసు 1.

కేరళ మంత్రివర్గ నిర్మాణం:

కాంగ్రెస్, పి. ఎస్. పి. చర్చల వైఫల్యం

కాంగ్రెసే ఏకపక్ష ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం

న్యూఢిలీ. ఫిబ్రవరి 18: కేరళలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటునుగురించి కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు పార్టీలమధ్య జరుగుతున్న చర్చలు నేడు పూర్తిగా విఫలమైపోయినటు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

కాబట్టి కాంగ్రెస్, రాష్ట్రంలో ఏకపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం దాదాపు ఖాయమనే చెప్పవచ్చునని రాజకీయ వర్గాల వారు అంటున్నారు.

ప్రజా మంత్రివర్గంలో ముస్లింలీగుకు ప్రాతినిధ్యం ఇవ్వాలనే అంశంపై ఈ చర్చలు భిన్నమైనవి. ముస్లింలీగుకు మంత్రిపదవి ఇవ్వాలని పి. యస్. పి. బాగా పట్టుపట్టింది. అయితే కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఈ ప్రతిపాదనను తీవ్రంగా ప్రతిఘటించింది.

కాంగ్రెస్ ప్రతిపాదనకు గాని సమాధానం ఇవ్వలేనిదిగా ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఒక లేఖలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డికి రాశారు. వారం రోజులుగా ఈ ఉభయపక్షాల మధ్య జరుగుతున్న చర్చలకు స్వస్తి పెడుతూ, శ్రీ సంజీవ రెడ్డికి రాసిన లేఖ వివరాలిలా:

కాంగ్రెస్ అధ్యక్షులు లేఖలో కొత్త విషయాలేవీ లేవనీ, కాబట్టి కాంగ్రెస్, ఏకపక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల అవకాశంతో పరిస్థితి యథాతథంగా వే ఉన్నదని ప్రజా సోషలిస్టు పార్టీ ప్రతినిధి బదులు చెప్పారు.

పి. యస్. పి. లేఖ ఒక ప్రకటన చేయవచ్చునని, కాంగ్రెస్ అధ్యక్షులకి అభ్యంతరం లేకపోతే, ఆయన లేఖను ప్రకటనకు విడుదల చేయవచ్చునని కూడా ఈ ప్రతినిధి తెలిపారు.

శ్రీ అశోక్ మెహతాకు పంపిన లేఖలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ దిగువ ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తున్నది.

1. కాంగ్రెస్ పియస్ పిలతో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం.

2. ఈ మిశ్రమ ప్రభుత్వ నాయకుడుగా ప్రజాసోషలిస్టు వర్గం నుంచి అనుభవజ్ఞుడైన (సీనియర్) ఒక సభ్యుడు ఎన్నిక కావటానికి కాంగ్రెస్ సమ్మతిస్తుంది.

3. ముస్లిం లీగుకు చెందిన ఒక సభ్యుడు ఉపసభాపతిగా ఎన్నిక కావటానికి గూడా కాంగ్రెస్ అంగీకరిస్తుంది.

4. ముస్లింలీగుతో ఏర్పాటయ్యే మిశ్రమ ప్రభుత్వంలో చేరటానికి కాంగ్రెస్ వ్యతిరేకిస్తున్నది.

5. కాంగ్రెస్‌తో మిశ్రమ ప్రభుత్వంలో చేరటానికి ప్రజాసోషలిస్టు పార్టీ నిరాకరించే పక్షంలో, పియస్ పి. స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా లేదా లీగుతో కలసి మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేసినా. పూర్తిగా బలపరటానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంది.

6. రాష్ట్రపతి వర్గం పరమైక్యంగా ఉండాలన్న తీర్మానాన్ని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ లేఖను ముగించినట్లు తెలుస్తున్నది. దీనికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటే ఆయన పియస్ పి నాయకులకి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌తో మిశ్రమప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి పియస్ పీకి సమ్మతి పైనే, మంత్రివర్గంలో పియస్ పీకి స్థానాలు కేటాయించే అంశాన్ని స్నేహపూర్వకంగా పరిష్కరించుకోవచ్చునని కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవ రెడ్డి సూచించారని తెలుస్తున్నది.

శ్రీ అశోక్ మెహతా పదవినుంచి తుది సమాధానం అందటంతోనే కాంగ్రెస్ అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తారని కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి సన్నిహితంగా సంబంధాలవారు తెలియజేశారు.

ముస్లింలీగు లేకుండా మిశ్రమప్రభుత్వ మేర్పడేందుకు పి. యస్. పి అభిప్రాయం కాంగ్రెస్ అధ్యక్షులకి ఎప్పటికీ తెలుసుకొనబడి, మళ్లీ ఇప్పుడు సమాధానం చెప్పటానికి ఏమీ లేదని ఈ పి. యస్ పి ప్రతినిధి విశదపరచారు.

ఈ చర్చల్లో పాల్గొంటున్న కేరళ శాసనసభా కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ అర్. శంకర్ ఈ 20 వ తేదీన తిరువనంతపురం బయలు దేరుతున్నారు.

పి. యస్ పి నాయకుడు శ్రీ పట్టం తానుపిళ్లై రేపు తిరువనంతపురం వెళ్తున్నారు. కేరళ మునిసిపల్ శాసనసభాపతి కాంగ్రెస్ పక్ష ప్రతినిధి శ్రీ పకహమ్మద్ కోయా గూడ రేపు బయలు దేరి వెళుతున్నారు.

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 8: తూర్పు గోదావరిజిల్లా కపిలేశ్వరపురంలో పశువుల ఆస్పత్రి శిలాన్యాసకి ఆంధ్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ పల్లెం రాజు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

తీర్పురాకమునుపే నిందితుని ఆత్మహత్య

నేరంచేసినట్లు ఋజువు కాలేదని జడ్జి తీర్పు

తిరుపతి ఫిబ్రవరి 16 నిందితుడు నిర్దోషి అని తిరుపతిలో రెండు రోజులకు ముందే, ఒక దొమ్మీ, హత్య నేరంలో నిందితులలో ఒకరుగా పేర్కొనబడిన "కుప్పన్నగాడు" ఆత్మహత్య కత్తి కింపడి ఆత్మహత్య చేసుకున్న విషాదసంఘటన ఒకటి తేయబడ్డింది ఇ- 13 తేదీన పుత్తూరులో జరిగింది. తీర్పు నిన్నవచ్చింది.

ప్రాసిక్యూషన్ కేసు వివరాలు: పుత్తూరులో దొరస్వామి మొదలి, దాసరి ముగుంపప్ మొదలి, రెండు వర్గాలకు వాయుకులు. ముగుంపప్ వర్గంపై దొరస్వామివర్గం దొమ్మీగా వచ్చింది. మారణాయుధాలు కలిగి ఉన్నారు. ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఇద్దరు మరణించారు.

నిందితులుగా దొరస్వామి వరానికి చెందిన పి. వి. దొరస్వామి మొదలి, కదిరి వేలు మొదలి, కుప్పన్నగాడు, కన్నిగాడు, గుణి, ఏదాతిపుడు, జానకి హెబులను విచారించారు. అయితే నేరం రుజువులు సంపాదించడానికి తగిన ఆధారాలు లేనందువల్ల ఇద్దరు మినహా మిగిలిన వారిని ఋజువు చేయలేకపోయారని. జిల్లా కలెక్టరు శ్రీ టి. చంద్రశేఖర రెడ్డి తీర్పులో పేర్కొంటూ వారికి విడుదల చేయాలిందిగా ఆదేశించారు. (స్వ. వి.)

భారత ప్రభుత్వ విదేశాంగ విధానం

ఫిన్‌లెండ్ ప్రధాని మెచ్చికోలు

న్యూఢిలీ, ఫిబ్రవరి 15: భారతదేశం అనుసరిస్తున్న విదేశాంగ విధానంపట్ల ఈ విధానం ఆసియాలపట్ల, తటస్థ దేశాలకు గొప్పవిధానం కలదని ఫిన్లాండ్ ప్రధాని డా॥ సుక్ సెలైనెన్ నేడిక్కడి తిరుగుదారిన పారిపోవ్యాపారికి వృత్తిపత్రి పెల్లడిస్తూ చెప్పారు.

పత్రికావిలేఖరి ఫోర్ లోని దివాన్ ఎ. ఆమ్‌ఖాస్‌జరిగింది. ప్రధాని శ్రీ నెహ్రూతో కలిసి. డా॥ సుక్ సెలైనెన్ అక్కడకు రాగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు. బాలికలు స్వాగతగీతం గానం చేసి ఫిన్లాండ్ ప్రధానికి పూలహారాలు వేశారు. "ఫిన్‌లెండ్ ప్రజాస్వామ్యం, మీ తుంగు నాకులగా గౌరవానికి చిహ్నాలు గా దీనిని స్వీకరించండి" అని చెబుతూ సదరు పాలక సంఘాధ్యక్షులు శ్రీ లోక్ మండ్ శిర్క డా॥ సుక్ సెలైనెన్‌కు చేతితో తయారుచేయబడిన ఒక తివాచీని బహూకరించారు.

ప్రధాని శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఫిన్నిష్ ప్రజల స్వాతంత్ర్యపోరాటాలను ప్రశంసించారు. భారత - ఫిన్‌లెండ్ సంబంధాలు సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలు ఇతోధికంగా వృద్ధి చెందుతాయని ఆశిస్తున్నామన్నారు.

డా॥ సుక్ సెలైనెన్ తమకు జరిగిన గౌరవానికి కృతజ్ఞతలు తెల్పుతూ ఇలా అన్నారు "మీ విధానం మమ్మల్ని మహాత్మా గాంధీ ఉపదేశించిన ఒకానొక భావాన్ని గుర్తు అలోచిస్తున్నాయి. 'ప్రపంచ మంతటితోను స్నేహంగా ఉండే, మనవుంతా ఒకే కుటుంబానికి చెందినవారని భావించటం ఉత్తమోత్తమ విధానమార్గం" అని ఆయన అన్నారు. శ్రీ నెహ్రూ ఉత్తర వియత్నామ్ పర్యటనపై ఆయన అభిప్రాయాలను గుర్తు తెలుసుకొని. దర్శించే అవకాశం మాకు కలిగింది. ఆయన ఉత్తమోత్తమైన మార్గం అనుసరిస్తున్నారంటంలో ఎలాంటి సందేహం లేదు. ఆ మార్గాన్ని అనుసరించటమే నా కూ ఇష్టం."

"ఇక్కడి మా ప్రభుత్వ విధానాన్ని గూర్చి క్లుప్తంగా చెప్పాలనుకుంటున్నాను. పోలియోటిక్ యూనియన్‌తో మా సంబంధాలకి సంబంధించి మా విదేశీ విధానంలోని ప్రధాన విషయం. ఈ రెండు ఇరుగు పొరుగు రాజ్యాలలో ఒకటి ప్రపంచంలోని అగ్ర రాజ్యాలలో ప్రముఖ మైనది. రెండవదిచిన్న ప్రజాస్వామ్యం. అయినప్పటికీ మా ఉభయ దేశాలమధ్య సౌహార్దత గౌరవం ప్రాతిపదికగా స్నేహం అభివృద్ధి చెందింది."

శాస్త్రజ్ఞుల జీతాల అభివృద్ధికి పథకం

నిబంధనల సడలింపుకు సంఘం: శ్రీ పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18: శాస్త్రజ్ఞుల జీతాల స్కేళ్లను, సేవా పరిస్థితులను అభివృద్ధిపరచే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ విషయమై శాస్త్రజ్ఞులు జరిపే యత్నాలలో జాప్యం జరగకుండా ఉండేందుకు తగిన నిబంధనలను సడలించటానికి మంత్రివర్గం ఒక సంఘాన్నికూడా నియమించింది.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థకు చెందిన డా॥ జోసెఫ్ ఆత్మహత్యనుగూర్చి నేడు లోక్ సభలో జరిగిన అరగంట చర్చ సందర్భంలో వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ పై విషయాన్ని వెల్లడించారు.

డా॥ జోసెఫ్ ఆత్మహత్య చేసుకోవటం దురదృష్టకరమని చెబుతూ, ఆయన కుటుంబం కోసం తాను స్వయంగా రు 25 వేలు విరాళాలు సేకరించానని వ్యవసాయమంత్రి చెప్పారు. ప్రభుత్వం చెల్లించవలసిన రు 5 వేల నష్టం చెందుకు కూడా ప్రయత్నిస్తున్నామన్నారు. బొంబాయి దినపత్రిక ఈ సందర్భంలో రు 40 45 వేలు విరాళాలు సేకరించిందని, మొత్తం మీద డా॥ జోసెఫ్ కుటుంబానికి రు 75 వేలు ముట్టజెప్పనున్నట్లు తెల్పారు. పిల్లలు పెద్దవారయ్యేవరకు నెలకు రు 50 నుంచి రు 100 వంకు కుటుంబానికి ప్రభుత్వం తిరిగి ఇస్తుంచే విషయం పరిశీలిస్తున్నామని చెప్పారు. కొంతమంది దాతలు పిల్లల చదువుకు సుమారు 100 చొప్పున నెల నెలా సహాయం చేయడానికి ముందుకువచ్చారని చెప్పారు. బొంబాయి వార్తాపత్రిక, తాము సేకరించిన నిధికి మరొక నిధి కలిపి ఏర్పాటు చేయ్యాలని భావిస్తున్నామని తెల్పారు.

బొంబాయి ప్రారంభించిన శ్రీ సుందర్ నూల్కర్ (కాంగ్రెస్ — కొల్హాపూర్). డా॥ జోసెఫ్ ఆత్మహత్యను గూర్చి పునర్విచారణ జరపవలసిన సూచనలు చేశారు. కాని శ్రీ పాటిల్ ఈ సూచనను నిరాకరించారు. ఈ గుర్తులనుకు ఎవ్వరినీ నిందించి ప్రయోజనం లేదన్నారు. డా॥ జోసెఫ్ తమకు వ్రాసిన ఉత్తరం ఆత్మస్థయంగా చేరిందనీ, అది కనుక కొంచం ముందుగా చేరి ఉంటే ఆయనలో కొంత ఆత్మవిశ్వాసం కలిగించే అవకాశం కలిగేదని చెప్పారు. ఈ సంఘటన ఎంతో విచారకరమైనదైనప్పటికీ, డా॥ జోసెఫ్ తమకు ఉద్యోగంలో పంపెట్టు కున్న దాఖాస్తును పంపటంలో ఎవ్వరు బుద్ధిపూర్వకంగా జాప్యం చేయ్యలేదనీ, లోగడ ఆయన చేసిన ఋణాన్ని చెల్లించవలసిందని కఠినంగా అడుగలేదని వివరించారు.

నీగ్రోలపట్ల శ్వేత జాతి దురహంకారం

అమెరికారాష్ట్రాలలో కలోలం

పార్ట్‌స్మత్ (వర్జీనియా). ఫిబ్రవరి 16 కడిక్కడ ప్రభుత్వం నిర్వహించే ఒక భోజన, ఫలహారశాలలో నీగ్రో విద్యార్థులకు ప్రత్యేకించిన స్థానాలన్నీ శ్వేతజాతివారు ఆక్రమించుకొన్నందువల్ల ఉభయవర్గాలమధ్య సంఘర్షణ జరిగింది. నూగ్రమందికి పైగా నీగ్రో విద్యార్థులు కలహాలకు దిగారని, శ్వేతజాతివారి సంఖ్య తెలియలేదనీ నిగాయితీ వర్తమానం తెల్పుతున్నది. కలహాలలో ఒక శ్వేతజాతి బాలుని చేతికి దెబ్బతగిలింది. మరి ఇద్దరి బొక్కలు చిరిగినవి. కొందరికి ముక్కుపై దెబ్బతగిలింది. పైర్లు బెల్టులతోటి, పనిముట్లతో తలకొట్టుకొన్నారట.

కొలిఫార్నియా, ఫ్లోరిడా, టెన్నిసీ వర్జీనియాలలో నీగ్రోలు ప్రభుత్వపు మహాసంఘాలలో శ్వేతజాతీయులతో సమానంగా తమను గౌరవించాలని కోరుతూ ఉద్యమం సాగిస్తున్నారు.

హైపాయింట్, డర్హామ్ నగరాలలో కూడా పరిస్థితి ఉద్రిక్తంగా వుంది.

గజదొంగ కైలాస్‌సింగ్ పరారీ

హైదరాబాద్, ఫిబ్రవరి 18 అంతరాష్ట్ర దొంగగా పేరుపొందిన హైదరాబాద్‌లో పోలీసు కస్టడీలో హత్యానందరభుసున యూనిఫారంతిను అనుభవిస్తున్న కైలాస్‌సింగ్ అంబాలా రైల్వే స్టేషనులో కస్టడీనుండి తప్పించుకొని పోయాడు. పూనా సెంట్రల్ జైలు నుండి అంబాలాకు తీసుకొనివెడుతూ వుండగా ఈ పని జరిగినట్లు ఇక్కడి అందిన వార్తలద్వారా తెలుస్తోంది.

సికింద్రాబాద్ జైల్లో వుండగా కూడా కైలాస్‌సింగ్ తప్పించుకొని పోయేందుకు అనేక సార్లు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

ఒక దొంగతనం కేసులో అరెస్టు చేయబోగా 1954 డిసెంబరు 24 న చిలాల్ గూడాలో కైలాస్‌సింగ్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ పై కాల్పాడు. కిరణ్ బాబాద్ సమన్సు జడ్జి నుండి తప్పించుకొని దమిలా దానిని హైకోర్టు యావజ్జీవ శిక్షగా మార్చారు.

విడిపోయినవారిని తిరిగి కాంగ్రెస్‌లో చేర్చే ప్రయత్నం

డాక్టర్ చెన్నారెడ్డి ప్రభృతులతో రాష్ట్రనాయకుల సమాలోచనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 19: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధిష్ఠానవర్గమువారు కాంగ్రెసునుంచి చీలిపోయి స్వతంత్ర పక్షములో చేరినవారిని తిరిగి కాంగ్రెసు పక్షములోనికి ఆహ్వానించే యత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది.

మొన్న జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పక్ష సమావేశంలో విరమించిన అధ్యక్షులు ప్రజాశిలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి కాంగ్రెసును వదిలి వెళ్లినవారు తిరిగి కాంగ్రెసులోకి రమ్మని రావచ్చునని, అంగుకు దోహదము చేస్తున్నామని అన్నారు. పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ జాతీయ భావాలు గల వారంతా కాంగ్రెసు పంచలో చేరుతున్నారని, పొలిటికల్ పక్షము వారు అదృష్టతో వే రావడం వంటి జాతీయ భావాలు గల. ప్రతి భావాలు గల వారంతా కాంగ్రెసులో చేరాలనీ, రచ్చ ఎన్నికలకు ఇప్పటినుంచి సన్నద్ధం కావాలని ప్రకటించారు. మాజీ అధ్యక్షులు శ్రీ మూకల నరోత్తమ రెడ్డి కూడా కాంగ్రెసు పంచను బలపరచడానికి అందరి సహకారము గావాలనీ, శ్రీ రంగారెడ్డిగారు అధ్యక్షులుగా వ్యవహరించడాన్ని సడుచుకుంటూ కాంగ్రెసు పక్షానికి రంగు లేకుండా పంచ ఐక్యతను కాపాడి, పంచను బలపరచాలనుని ఆశిస్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ శ్రీ నరోత్తమరెడ్డి ఆధ్వర్యాన కాంగ్రెసు కొత్తబలముతో పని చేయగలదనే ఆశను వెల్లడించారు.

కాంగ్రెసు నాయకులు, డాక్టరు చెన్నారెడ్డి, శ్రీ కొండల రెడ్డి, శ్రీ బొమ్మకంటి సత్యనారాయణ ప్రభృతులతో సమాలోచనలు చేస్తున్నారు. డాక్టరు చెన్నారెడ్డి మామూలుగా ప్రతిపక్షములో ప్రధాన స్థానము వహిస్తూ వుండేవారు వరిలో ప్రతిపక్ష నాయకుల్లో కనిపించటం లేదు. శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుతో కాంగ్రెసుపక్షములో ప్రవేశించే సమయమై సమాలోచనలు జరిపారు. శ్రీ కొండల రెడ్డి కూడా శ్రీ సత్యనారాయణరావు ప్రభృతులతో మాట్లాడుతున్నారు. శ్రీ కొండల రెడ్డి స్వతంత్రపక్షము నుంచి ఇటవలనే రాజీనామా ఇచ్చారు. డాక్టరు చెన్నారెడ్డి వర్గము త్వరలో ఏ కాంగ్రెసుపక్షంలో చేరడం వంటిది నూతన అధ్యక్షులు వర్గాతీతముగా కాంగ్రెసుపక్షాన్ను బలపర్చగలరని అంతా ఆశిస్తున్నారనీ, అందరికీ గౌరవప్రదమైన పద్ధతిలో డాక్టరు చెన్నారెడ్డి ప్రభృతులు కాంగ్రెసులో చేరవచ్చునని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది.

ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులో తప్పిన విద్యార్థులు

ఉస్మానియా విశ్వవిద్యాలయం నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ప్రీ ప్రొఫెషనల్ కోర్సులోని ఏదో ఒక వాక్య మయంలో తప్పిన విద్యార్థులు, ప్రొఫెషనల్ కోర్సు కు దగటి సంవత్సరం తరగతులకు హాజరయ్యేందుకు అనుమతించాలని, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యావిషయక సంఘం నేడు నిర్ణయించింది.

అయితే ఈ విద్యార్థులు ఆతప్పినవిషయంలో కనీసం నూటికి 30 మార్కులు సంపాదించినవారై వుండాలని సంఘం తీర్మానించింది. ఈ విషయంలో ఉత్తీర్ణులయ్యేవరకు వీరు ప్రొఫెషనల్ కోర్సులోని మొదటి సంవత్సరం పరీక్షకు హాజరుఅయ్యే వీలు వుండదు.

ప్రీ-ప్రొఫెషనల్ కోర్సులోని ఒక పాయింటు విషయంలో గాని, అంతకంటే ఎక్కువ విషయాలలోగాని తప్పి, సగటున నూటికి 45 మార్కులు సంపాదించిన విద్యార్థులను, ఆయావిషయాలలో తిరిగి పరీక్షకు కూర్చోనివ్వాలని సంఘం నిర్ణయించింది.

మూడుసంవత్సరాల డిగ్రీకోర్సులలో ఫెయిలు, జర్మనీభాషలు ప్రవేశపెట్టాలని ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఆయా కోర్సులకు తగినట్లైన పాఠ్యపుస్తకాలను, విద్యావిషయక సంఘం ఆమోదించింది.

ఎస్. ఆర్. ఆర్. కళాశాల సంఘ సేవాదళం

విజయవాడ, ఫిబ్రవరి 14: స్థానిక ఎస్. ఆర్. ఆర్. సి. వి. ఆర్. కళాశాల (పోలీస్ సర్వీస్ కోర్సు) సంఘ సేవాదళం కడ్డీలు ఉత్సవం 10 వ నేటి సాయంకాలం జరిగింది. ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎ. ఎస్. త్యాగరాజు అధ్యక్షులు వహించగా, వలంటీర్ సేవాశక్తిని ప్రశంసించారు.

ఆంధ్ర శాసనసమండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు ప్రసంగిస్తూ ప్రజా సేవా మార్గానికి అలవరచుకోవలసినదిగా నూతన నిజాయితీగా, ధర్మంగా వ్యవహరించాలనే విద్యార్థులకు సలహా చెప్పారు.

విద్యావంతులైన స్త్రీలు గర్వంతో కుటుంబాన్ని నిర్లక్ష్యం అవకూడదు తొలగించుటకు విద్యార్థినులు కృషి చేయాలని మహిళా రక్షణ కేంద్రం సూపరింటెండెంటు కుమారి జె. వరలక్ష్మి చెప్పారు.

కోర్ విద్యార్థి నాయకుడు శ్రీ ఎస్. భాస్కరరావు స్వాగతం జెప్పారు. డైరెక్టరు శ్రీ అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ వార్షిక నివేదికను చదివినారు. కోర్ లో విద్యార్థులు వారిని వోక్షపారి మురికి ప్రాంతాలను పరిశుభ్రం చేశారని, ఈ ప్రాంతాలలోనివారికి ఆరోగ్యసూత్రాలను బోధించారని చెప్పారు. విద్యార్థులు ఒక పాల పరా కేంద్రాన్ని కూడా నిర్వహించారు; శిబిరాలలో పట్టణంలోని రద్దీని వర్షపాటు చేయడంలో పోలీసులకు తోడ్పడ్డారు.

కోర్ లో 88 మంది బాలురు, 30 మంది బాలికలు ఉన్నారు, సీనియర్లలో పి. రామకృష్ణరావు, కుమారి ఎస్. రమణి, జూనియర్లలో యం. డి. ఇస్మాయిల్, కుమారి యం. నిర్మల, ఉత్తమ కేడెట్స్‌గా ఎన్నికయ్యారు. 24 మంది బాలురు, 26 మంది బాలికలు ప్రథమ చికిత్స శిక్షణ పొందారు. విద్యార్థినులు కుమారి సి. హెచ. లీలాకుమారి సంపాదకత్వాన ఒక లిఖిత పూర్వకమైన పత్రికను నిర్వహించారు.

అనంతపురం మునిసిపాలిటి

ప్రకటన

ఎడ్యుకేషనల్ హాలు, ఉన్నది ఉన్నట్లుగా అందులోగల ఎలెక్ట్రికల్ పట్టింగులు, ఫర్నిచరు వగైరాలన్నింటినీ, యీ నోటీసుకు జతపర్చబడిన సాధారణ మరియు ప్రత్యేక షరతులకు లోబడియు. కాంట్రాక్టులవారిచే వేలుపాట అంగీకరింపబడిన దినము మొదలు ఒక నెల తరువాతవండియూ తూడు యేండ్లకాలము యిజారాకు యిచ్చుటకై యీ మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ అధికారిగారిచేగాని, లేక యీ కార్యమునకై వారి అధికారము పొందిన వారిచేగాని, 14-3-1960 తేది మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలములో విక్రయింపబడునని యింగు గంట నోటీసు యివ్వబడినది.

ఇజారా షరతులు మునిసిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును. ప్రజలు తనిఖీ చేసికొనుటకై యీ హాలు, వేలమునకు రూడు దినములముందుగా 1960 మార్చి 11, 12, 13 తేదీలందు ఉ॥ 10 నుండి సా॥5 గంటల వరకు తెరిచివుంచబడును.

కె. సత్యనారాయణ,
మునిసిపల్ కమిషనర్.

ప్రకటన

(1) 1960-61 సం॥నకు రేపల్లె పురపాలక సంఘమునకు సంబంధించిన మార్కెట్టు, జంతువధశాల, బస్సు స్టాండు, కార్లు స్టాండులలో ఫీజు వసూలుచేసుకొనే హక్కు కమీషనరు గారిచే 7-3-1960 తేదీన ... ॥ 8-30 బహిరంగముగా వేలం చేయబడును.

(2) 1960-61 సం॥నకు రేపల్లె పురపాలక సంఘమునకు కావలసిన స్టేషనరీ అచ్చు మరియు లైండింగు పని, కిరోసిన్ సప్లయి, లైటింగుకు కావలసిన విడిసామానులు, ట్రాక్టరుకు కావలసిన వస్తువులు, బల్బులు, సైకిళ్లకు టైట్లు, టీకాలకు కావలసిన వస్తువులు హెల్తు సిబ్బందికి కావలసిన వస్తువులు. కత్తి ఆహార బట్టలు క్రింద కావలసిన వస్తువుల టెండర్లు 4-3-60 తేదీన పా॥4 గంటల వలకు సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడును.

(3) పై రెండు అయిటముల వివరములు ఆఫీసు పనిచేయు కాలములో రేపల్లె పురపాలక సంఘ కార్యాలయములో పొందవచ్చును.

కమీషనరు,
రేపల్లె మున్సిపాలిటి.

పిల్లల పుస్తకములకు బహుమతులిచ్చే 6-వ పోటీ

కేంద్ర విద్యాశాఖ, న్యూఢిల్లీ, వారిచే యేర్పాటైనది

మొత్తము బహుమతులు 30; ఇందులో 15 బహుమతులకు ఒక్కొక్కటికి రు 1000, మిగతా 15 బహుమతులకు ఒక్కొక్కటికి రు 500 వంతున ఇవ్వబడును.

ప్రవేశమునకు ఆఖరు తేది 1960 మార్చి 30-వ తేది

భారతి దేశములోని యీ క్రింది భాషలలో 8-16 సం॥ల మధ్య, లేక 7-14 సం॥ల మధ్యగల బాలబాలికలకు తగిన ఉత్సాహము. ఆకర్షణ కలిగిందగల పుస్తకములు అచ్చైనవిగాని, వ్రాతప్రతులుగాని ఈ క్రింద తెలిపిన విధముగా పంపగోరదగినవైనది.

పోటీకి ప్రవేశం గల భాష	పుస్తకం పంపగలసిన అధికారి అడ్రసు
1. హిందీ 2. ఉర్దూ 3. సింధీ	ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (లిటరేచర్) సెక్షన్ బి. 3, మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ.
4. అస్సామి	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, అస్సాం ప్రభుత్వము, షిల్లాంగ్.
5. బెంగాలి	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వము, కలకత్తా.
6. కన్నడం	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, మైసూరు ప్రభుత్వము, బెంగుళూరు.
7. కాశ్మీరీ	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, జమ్ము & కాశ్మీర్ ప్రభుత్వము.
8. మరాఠీ 9. గుజరాతీ	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, బొంబాయి ప్రభుత్వము, బొంబాయి.
10. మలయాళం	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, కేరళ ప్రభుత్వము, తిరువనంతపురం.
11. ఒరియా	డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, కటక్.
12. పంజాబీ	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, పంజాబ్ ప్రభుత్వము, చండీగఢ్.
13. తమిళం	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, మద్రాసు ప్రభుత్వము, మద్రాసు.
14. తెలుగు	సెక్రటరీ, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము. హైదరాబాదు.

ప్రతి ఎంట్రీతోను పుస్తకమునకు 5 ప్రతులు పంపవలెను. గ

శ్రీ అంబాళ్

ఆఫీసర్ల నస్యం

శ్రీ అంబాళ్ & కంపెనీ

పోస్టుబాక్సు నం. 3, మద్రాసు -1.

శుభ్రమైన దినుసులతో శ్రద్ధగా తయారైనది.

రెమి పౌడ్సునాలకు — ప్రతి మంగళవారం రేడియో సిలోన్ — 41.75 మీటర్లు మీద సా॥ 6-30 నుండి 6-45 గంటలవరకు వినండి.

సహారాలో అణ్వస్త్ర పరీక్ష:

ఫ్రాన్సుచర్య సహజమేనని ఐసెన్‌హోవర్ వ్యాఖ్య

ఒడంబడిక అవసరం వచ్చినదని హెచ్చరిక

వాషింగ్టన్, ఫిబ్రవరి 17: ఫ్రాన్సు "ఒకరకం అణ్వాయుధాన్ని" పాటవ పరీక్షార్థం ప్రయోగించడం సహజమేనని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడిక్కడ ఏర్పాటైన ప్రతిష్ఠాన ప్రతినిధులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిరోధించగా నిరమించే గురుతు ఒడంబడిక చేసుకోవడం అమెరికా అభిమతమై వున్నదన్నారు.

పెక్కు దేశాలు అణ్వాయుధాలను తయారుచేసే ప్రమాదాన్ని మొగ్గలోనే తుంచాలని 1947 లోనే ఐక్యరాజ్య సమితి అణుశక్తి సంఘంలో అమెరికా ప్రతినిధి శ్రీ బెర్నార్డ్ బరూక్ హెచ్చరించిన సంగతిని శ్రీ ఐసెన్‌హోవర్ జ్ఞాపకపరచారు. ప్రపంచ పరిస్థితులు బట్టి చూస్తుంటే బ్రిటన్, తిర్యాగ్ ప్రాన్సు అణ్వాయుధాన్ని ఉత్పత్తి చేయగలవాజమేనా దాదనిపిస్తున్నారు.

అణ్వస్త్రాలు పొందివున్న అగ్ర రాజ్యాలు, ఇతర దేశాలు అయిన నిరాయుధంలో పాటవపడి ధనంవృథా చేయకుండా అదిలో చేసే నివారించేందుకు గానూ ఒక ఒడంబడిక చేసుకోగలవని తెలిపిస్తున్నారన్నారు.

"జాతీయ భావం ఒక్క పెద్దపెద్ద దేశాల ప్రజలలో, పరిమిత దేశాల ప్రజలలో మాత్రమే ప్రచరించి వుండేగు. ప్రపంచ ప్రజలలో ప్రతి వొక్కరిలోను జాతీయత ఉప్పొంగుతున్నది. ఆత్మగౌరవాన్ని కాపాడుకునే పాడులో చెందుతు ప్రజలు ఒక్కొక్కప్పుడు అవసరం కాని పనులు కూడా చెయ్యగలవని వస్తుంది" అని అమెరికా అధ్యక్షుడు వక్కాణించారు.

రష్యా వైఖరిపై వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 17: అణ్వస్త్ర పాటవ పరీక్షల నిషేధంపై జెనీవాలో జరుగుతున్న సమావేశాలలో సోవియెట్ యూనియన్ చేసిన తాజా ప్రతిపాదన చూడగా రష్యా తన కఠినవైఖరిని సడలిస్తున్నట్లు తోస్తున్నదని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ అన్నారు.

అణ్వస్త్ర పోటు పరిమిత నిషేధానికి శ్రీ ఐసెన్‌హోవర్ చేసిన ప్రతిపాదన పట్ల రష్యా వైఖరి గురించి విలేఖరులు ప్రశ్నించగా పైవిధంగా అన్నారు. తన ప్రతిపాదన అణ్వాయుధ పాటవ పరీక్ష పూర్తిని నిషేధాన్ని నిరోధించడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించగలదని ఆయన వక్కాణించారు. రష్యాలో అణ్వాయుధాన్ని పరీక్షించినట్లు అనుమానం కలిగితే పాశ్చాత్య రాజ్యాలు కొన్ని మాటలకు లోబడే తనిఖీలు చేసేందుకు రష్యా చేసిన ప్రత్యామ్నాయ ప్రతిపాదన చూడగా మాస్కో వైఖరిలో కాఠిన్యం తగ్గినట్లే అభిప్రాయం కలుగుతున్నదన్నారు.

అమెరికా రక్షణశక్తి

ఐక్ వ్యాఖ్య

వాషింగ్టన్, ఫిబ్రవరి 17: అమెరికా రక్షణశక్తి పెరుగుదల పుట్టించేదంతటిదని తన దేశాల అభిమానాన్ని మార్చుకొన్నదని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ నేడిక్కడ పేర్కొన్నారు.

రక్షణ రంగం పటిష్టపరచే అమెరికా కాంగ్రెస్ చట్టాలపై అమెరికా రుగుంచి విలేఖరులు ప్రశ్నించగా అధ్యక్షుడు మాటలు ఎగ్రశారి వి ముఖంతో పైన పేర్కొన్న సమాధానమిచ్చారు.

పెరూ నోబెల్ శాంతి బహుమతి?

లిమా, ఫిబ్రవరి 16: ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతికి పెరూ అధ్యక్షుడు శ్రీ కృష్ణప్పే పేరు ప్రతిపాదించిన సంగతి తన కేమీ తెలియదని ఉపప్రధాని అడ్మిరల్ మిరోక్వాడ్ అన్నారు.

ఈ దేశంలో రెండు రోజుల పర్యటన ముగించుకుని నేడు తున్న పండిత్ నెహ్రూ విలేఖరులు ఈ సంగతి అడిగారు "నాకేమీ తెలియదు. కానీ నోబెల్ శాంతి బహుమతి పొందడానికి, ప్రపంచ రాజకీయవేత్తలందరిలోకి కృష్ణప్పే చాలా అర్హుడు. ఆయన శాంతికోసం పనిచేసున్న వ్యక్తి అని అందరికీ తెలుసు" అని శ్రీ మిరోక్వాడ్ జవాబు చెప్పారు.

ప్రభుత్వ సెకండరీ ట్రెయినింగ్ స్కూలు

ఆంధ్ర సారస్వత సంఘం సమావేశం

మద్రాసు, ఫిబ్రవరి 20: ప్రభుత్వ సెకండరీ ట్రెయినింగ్ స్కూలు (పర్మనెంటు) ఆంధ్ర సారస్వత సంఘం సమావేశం శ్రీ నిడదవోలు వెంకటరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ చిలకమర్తి రాధాకృష్ణశర్మ తెనుగు మన మాతృభాష అనే విషయము గూర్చి మాట్లాడారు.

విద్యార్థులు స్వాధ్యాయమనేది పుస్తకాలు చెప్పుకోవాలనీ మద్రాసులోని విద్యార్థులకు తిమిరము కేంద్రాలు పెంచుకుంటే అవకాశాలు వున్నవని శ్రీ శిర్మ చెప్పారు. శ్రీ కె. ఎస్. విక్టర్ బాబు తెనుగు అన్యోన్య సంబంధాలను వివరించారు. జి. వారాయణరెడ్డి వందనము సమర్పించారు.

కర్నూలు వైద్యకళాశాలలో పోస్టు-గ్రాడ్యుయేట్ కోర్సులు

పరిశీలనకు సంఘం నియామకం

తిరుపతి, ఫిబ్రవరి 19: జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ, ఫిజియాలజీ అనాటమీలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించడానికి కర్నూలు వైద్య కళాశాలకు అనుమతినిచ్చే విషయమై తిరు పరిశీలనలు తీసుకోవలసి జరపటానికి ఒక సంఘాన్ని నియమించటానికి ఉపాధ్యాయులకు అధికారమిస్తూ శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం సిండికేట్ ఇటీవల తీర్మానించింది. ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్యశాఖ డైరెక్టరు ఇటీవల ఈ విషయమై జరిపిన చర్చల ఫలితంగానే ఈ తీర్మానం అమలుచేయటం జరిగింది.

ఈ సమావేశాలు శ్రీ గోవిందరాజులు నాయుడు అధ్యక్షతన జరిగాయి. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేరీతిగా ప్రావిడెంటు ఫండు పథకం అమలు చేయాలని అంతర్విశ్వ విద్యాయ మండలి స్థాయి సంఘం చేసిన సూచనను చర్చించారు. రాష్ట్రప్రభుత్వ విధానానికి అనుగుణంగా పింఛను, ప్రావిడెంటు ఫండు, పథకాలను విభిన్న వర్గాల సిబ్బందికి లాభదాయకంగా వర్తింప జేస్తున్నట్లు మండలికి తెలియజేయాలని నిశ్చయించారు. పెకింగు పరిశోధనశాలకు చెందినంతమంది ఉపాధ్యాయులను తయారుచేయడం కోసం తీసుకోవలసిన చర్యల విషయమై ఒక తీర్మానం చేశారు. అందులో ప్రస్తుతం ఉపాధ్యాయులకు ప్రయివేటుగా ఎం. ఎ. డిగ్రీ తీసుకునే అవకాశాలు ఎలా ప్రసాదిస్తున్నదీ సెకండరీ విద్య విస్తరణ కార్యక్రమాల డైరెక్టరుకు తెలియజెప్పాలని పేర్కొన్నారు. రసాయనిక, పదార్థవిజ్ఞాన, గణిత శాస్త్రాలలో చేసిన పెలబలలో స్వల్ప కొలిక కోర్సుల నిర్వహణకు చేసిన ఏర్పాటును కూడా వివరించాలని నిశ్చయించారు.

ఫ్రాన్సుచే తిరిగి అణ్వస్త్ర పరీక్షలు

పసిఫిక్‌లో ఉదజనిబాంబు ప్రేల్చే ఏర్పాటు

పారిస్, ఫిబ్రవరి 15: ఫ్రెంచి ప్రభుత్వం మరి రెండు నెలలలో సహారా ఎడారిలో మరొక అణుబాంబు ప్రేల్చుతుందని. 1961-వ సంవత్సరం మధ్యలో పసిఫిక్ సముద్రంలో మొదటి ఉదజని బాంబు ప్రేల్చుతుందని స్వతంత్ర వార్తాపత్రిక 'ఫ్రాన్స్ స్వార్' నేడు ప్రకటించినది.

ఫ్రెంచి శాస్త్రజ్ఞులు శ్రీ ఐసెన్‌హోవర్ 1946లో నే ఉదజనిబాంబు నిర్మించే పద్ధతిని ఫ్రెంచి ప్రభుత్వానికి నివేదించారని, ఆయన అభిప్రాయాలను బ్రిటన్, అమెరికా, రష్యా దేశాల ప్రభుత్వాలు అంగీకరించినవని ఈ పత్రిక శాస్త్రీయ విలేఖరి వ్రాశారు.

ఉదజనిబాంబు శక్తి అధికం. ప్రేలుడు ఫలితంగా పడే రేడియోధార్మిక శక్తిపూరితమైన అణుధూళి అధికమే. కనుక నే దానిని సహారాలో ప్రేల్చలేదు. 'ఫ్రాన్స్' కూడా అమెరికా, బ్రిటన్‌లవలె ఉదజని బాంబును పసిఫిక్‌లో ప్రేల్చవచ్చు. ఇది 1960 అంతిలోకాని 1961 మధ్యలోకాని జరగవచ్చు" అని కూడా ఆ విలేఖరి వ్రాశారు.

ఉదజని బాంబు నిర్మాణం పరిశీలనలో ఉన్నదని ఫ్రెంచి రక్షణశాఖ మంత్రి శ్రీ పైరే మెస్మర్ క్రిందటి శనివారం ప్రకటించాడు.

ఒంగోలు, ఫిబ్రవరి 12: ఒంగోలు పశు ప్రదర్శనసంఘం సమావేశమై టంగటూరులో మార్చి 17 నుంచి పశు ప్రదర్శన, క్రీడా పోటీలు నిర్వహించాలని నిశ్చయించింది. ఏర్పాట్లకు ప్రజాప్రతినిధులు నాగ్య శ్రీరంగయ్య రావుగారు అధికారి మిచ్చారు. అనంతరం కార్యక్రమంలో ప్రభుత్వస్వర్యాన ప్రాంతీయ పశు ప్రదర్శన కూడా జరుగుతుంది.

ఉబుసుకోలు కబుర్లు

జలాంతర్గాములు నిర్మాణం

లండన్, ఫిబ్రవరి 17: అణుశక్తి నడిచే జలాంతర్గాములు, క్షిపణులు, యుద్ధనౌకలు, విమానాలు, బాటిళ్ళ అవసరమైన పరికరాలు నిర్మించడానికి వచ్చే ఆర్థిక సంవత్సరంలో 10,80,00,000 పౌండ్లు ఖర్చుచేయడానికి బ్రిటిష్ నౌకాలాధికారులు నిశ్చయించారు. ఇది ఏడాది ఖర్చు అయే మొత్తానికి 120 శాతం పౌండ్లు అధికం.

యువతులను గురించి

పురుషుని జీవితభాగస్వామి యువతి. అట్టి యువతిని గురించి ప్రతి పురుషుడు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీలనుగురించి, ప్రతిపురుషుడు తెలుసుకోవలసిన అనేక అద్భుత, విజ్ఞానవిషయాలు 'యువతి' అనే తెలుగు పుస్తకంలో ఉన్నాయి. స్త్రీలను గురించి మీరింతవరకు కనీవినీ ఎరుగని అనేక కుతూహల విషయాలున్నాయి. రచన ఎ. యస్. మూర్తి. వెల రూ. 3-50. పోస్టు ఖర్చులు ఉచితం. మూర్తి అండు సిహాయకం, 83, పీటర్సు రోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకూ పోస్టుద్వారా పంపబడును.

ఫోన్ నెం. 5491

శుక్రవారం 26-2-60 సా॥ 9 గంటలకు ప్రారంభము

ఎస్. ఐ. ఏ. ఏ. గ్రౌండ్స్ - మూర్‌మార్కెట్ వద్ద

ప్రతి దినము 2 ఆటలు సా॥ 6-30. రాత్రి॥ 9-30 గంటలకు

ప్రతి శని, ఆదివారములలో 3 ఆటలు మ॥ 3, సా॥ 6-30, రాత్రి 9-30 గంటలకు.

సర్కస్ చరిత్రలో అత్యద్భుతమైనది - సాటిలేనిది

సామాన్య భారత యువకబృందముగొప్ప రష్యా సర్కస్ ఫీట్లు చేయుదురు. ఇందు స్వదేశ, విదేశములోని అందమైన స్త్రీలు, అద్భుతసాహస కృత్యములు చేయగల పురుషులు, అంతా కలిసి 200 మందియు, చక్కగా శిక్షణపొందిన మృగములు అనేకములు గలవు.

'జెమిని సర్కస్'

ఆసియాలో కెల్లగొప్ప సర్కస్



* జెమిని ప్రధాన నాయక 'రమల' 40 అడుగుల ఎత్తున ఉక్కు తంతిమీద ఒడ్డరు బాలికల భుజములపై సైకిలు నిలుపును.
* సిలోన్ ద్వీపమునుండి వచ్చిన ప్లాస్టిక్ కన్య 'షిలా'
* టిప్ కోర్ నుండి దూకుపాహసంగల ఇటాలియన్ శిశువు 'ఇట్టావియో'
* రష్యన్ కామిక్ కొరుప్రయూణము - కడుపుబ్బ నవ్వించును: పలురంగులలో చూపబడు ప్రత్యేకమైన పర్కస్ పెరేడ్.
* అద్భుతములలో కెల్ల అద్భుతము - ప్రఖ్యాతి రష్యన్ మరణపు వల.
* మరఫిరంగి గుండుతో కూడా మనిషిని ప్రేల్చుటము * డెత్ గ్లోబ్

టిక్కెట్టు బాక్సు రు. 4. డ్రెస్ సర్కిల్ రు. 3-25 1వ తరగతి రు. 2-25. 2వ తరగతి రు. 1-25 గాలరీ 0-65నా॥ పై.

24 వ తేదీనుండి సర్కస్ బుకింగ్ ఆఫీసువద్ద రు. 4; రు. 3-25; రు. 2-25 లకు ప్రతిదినం ఉ॥ 9గం॥నుండి సా॥ 7గం॥వరకు ముందుగా టిక్కెటు తీసికొనవచ్చును.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetey Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703